
తెనాలిలో అభిమానులు, కార్యకర్తలకు అభివాదం తెలుపుతున్న పవన్‌కళ్యాణ్, పెమ్మసాని, మనోహర్


బస్సెక్కిన అభిమానం


● గజమాలతో అభిమానుల సత్కారం


తెనాలి మార్కెట్ సెంటర్‌లో సభకు హాజరైన అశేష జనవాహిని

జగన్‌ను తరిమికొట్టాలి

ప్రజల కోసం.. వారి శ్రేయస్సు కోసం.. రాష్ట్రం కోసం.. అమరావతి రాజధాని అభివృద్ధి కోసం.. అందరికీ అన్నం పెట్టే రైతుల శ్రేయస్సు కోసం.. నిరుద్యోగులు, కార్మికుల కష్టాలు తీర్చడం కోసం, ప్రజలందరికీ మంచి జరిగేలా సైకో ప్రభుత్వంపై పోరాటం చేసేందుకు పవన్‌కల్యాణ్ అనే నేను జనసేన పార్టీని స్థాపించి మీ ముందుకు వచ్చాను. సైనికుడిలా ప్రభుత్వంపై పోరాడుతున్నాను.. నా పోరాటానికి మీరంతా మద్దతుగా నిలిచారు.. మీ కోసం వచ్చా.. మార్పు కోసం ప్రయత్నిస్తున్నా.. రాష్ట్రాన్ని తీర్చిదిద్దుకోవాలి. పేదల పక్షపాతులమంటూ వారిపైనే పెత్తందారులుగా వ్యవహరిస్తూ రాష్ట్రాన్ని అధోగతిపాలు చేస్తున్నారు. పేదల సంక్షేమం పేరుతో కోటాను కోట్లు దోచేసిన వైసీపీ జగన్ ప్రభుత్వాన్ని రాష్ట్రం నుంచి తరిమికొట్టాలి.

పవనాభిమానం

తెనాలిలో ప్రభంజనం

- జనసేనానికి అపూర్వ స్వాగతం
- వారాహి విజయభేరికి జననీరాజనం
- రెండు కిలోమీటర్ల దూరానికి 2 గంటలు
- భారీ గజమాలలతో అభిమానుల సత్కారం


రోడ్‌షోలో పాల్గొన్న జనసేన, టీడీపీ, బీజేపీ అభిమానులు

తెనాలి రూరల్, ఏప్రిల్ 14: పవనాభిమానం పోటెత్తింది.. జనసేనానికి తెనాలి నీరాజనం పలికింది. తొలిసారి తెనాలి పర్యటనకు వచ్చిన పవన్‌కల్యాణ్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అభిమానులు గజమాలలతో స్వాగతం పలకగా.. మహిళలు హారతులు పట్టి దిష్టితీశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఆదివారం వారాహి విజయభేరి సభలో పాల్గొనేందుకు తెనాలి వచ్చారు. ప్రత్యేక హెలికాప్టర్‌లో సుల్తానాబాద్‌లో దిగారు. అనంతరం ఆయన అక్కడి నుంచి వారాహి వాహనంపై సుల్తానాబాద్, చెంచుపేట, మారీస్‌పేట మీదగా మహాత్మాగాంధీ మార్కెట్ కూడలి వరకు రోడ్ షో నిర్వహించారు. ఆయన వెంట పెద్దసంఖ్యలో అభిమానులు ద్విచక్రవాహనాలతో ర్యాలీగా పాల్గొన్నారు. దారిపొడవునా జనం నీరాజనం పట్టారు. కేవలం 2 కి.మీటర్ల దూరం రోడ్ షోకు రెండున్నర గంటలకుపైగా సమయం పట్టింది. అంగలకుదురు గణేష్ యూత్ నాయకుడు వీరవల్లి మురళి బృందం ఎక్స్‌కవేటర్ల సాయంతో భారీ గజమాలతో పవన్ కల్యాణతో పాటు, లోక్‌సభ, అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థులైన పెమ్మసాని చంద్రశేఖర్, నాదెండ్ల మనోహర్‌లను సత్కరించారు. దారిపొడవునా డివైడర్లపైన, భవనాలపైన జనం కిక్కిరిసి పోయారు. వారందరికీ పవన్ వారాహిపై నుంచి విజయకేతనం చూపుతూ అభివాదం చేస్తూ ముందుకు సాగారు.


రైతుల సమస్యలు వింటూ...

మార్కెట్ సెంటర్‌కు పోటెత్తిన జనం

మార్కెట్ సెంటర్‌లో సాయంత్రం 6 గంటలకు పవన్‌కల్యాణ్ వారాహిపై నుంచి ప్రసంగిస్తారని జనసేన నేతలు ప్రకటించారు. దీంతో సాయంత్రం 4 గంటలకే పెద్దసంఖ్యలో అక్కడకు జనం భారీగా చేరుకున్నారు. ఆయన సభ మొదలయ్యే సమయానికి సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. చాలావరకు గుంటూరు, వియవాడ ప్రధాన రహదారులపైనే జనం నిరీక్షించాల్సి వచ్చింది. భారీ సంఖ్యలో జనాన్ని చూసిన పవన్‌కల్యాణ్ ఉత్సాహంతో ప్రసంగాన్ని పరుగులు పెట్టించారు. మహిళలు, యువత, ఉద్యోగుల సమస్యలపై జనసేనాని ప్రసంగించేటప్పుడు జనం నుంచి భారీగా స్పందన వచ్చింది. పార్టీకి చిరంజీవి రూ.5 కోట్లు విరాళం ఇవ్వడంతో పాటు రామ్‌చరణ్‌ను కూడా విరాళం ఇవ్వాలని చెప్పారని, ఆయనకు తెనాలి వేదికగా కృతజ్ఞతలు చెబుతున్నట్లు ప్రకటించటంతో జనం నుంచి కేరింతలు వినిపించాయి. అంతకముందు హెలిప్యాడ్ వద్ద పవన్‌కు పెమ్మసాని చంద్రశేఖర్, నాదెండ్ల మనోహర్,మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు తదితరులు శాలువాలు, పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు.


అభిమానులతో సెల్ఫీ

ఆదర్శనీయుడు అంబేడ్కర్

- నివాళులర్పించిన కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

గుంటూరు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ప్రపంచంలో ఆదర్శనీయుల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ముందు వరుసలో ఉంటారని కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఆదివారం అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి కలెక్టర్, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, డీఆర్‌వో పెద్ది రోజా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ కుటుంబంలో పుట్టి విద్యాపరంగా దేశ విదేశాల్లో 32 డిగ్రీలు పొందిన గొప్ప మేధావి అంబేడ్కర్ అన్నారు. అప్పటి సమాజంలో అత్యంత దారుణమైన పరిస్థితుల్లో కూడా ఆయన ఒక జ్ఞాన బాంఢాగారంగా ఎదిగారన్నారు. ఆయన ఆశయాలు, ఆలోచనలు, స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన అవసరం అందరిపై ఎంతైనా ఉందన్నారు. సంయుక్త కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా దేశం పురోగతి సాధించాలని అంబేడ్కర్ తపన పడ్డారన్నారు. అంబేడ్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని, అప్పుడే సరైన నివాళులు అర్పించినట్లు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీడీ సోషల్ వెల్ఫేర్ మధుసూధనరావు, డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ అధికారి వీరాచారి, గ్రౌండ్ వాటర్ డిప్యూటీ డైరెక్టర్ వందనం, కలెక్టరేట్ లీగల్ సెల్ పర్యవేక్షకుడు లక్ష్మయ్య, జిల్లా అటవీ శాఖాధికారి మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

తెలుగు సంవత్సరాది క్యాలెండర్ ఆవిష్కరణ

శిల్పారామం ఆర్ట్స్ క్రాఫ్ట్, కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో తెలుగు సంవత్సరాది క్యాలెండర్‌ను ఆదివారం కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చేనేత అసిస్టెంట్ డైరెక్టర్ వనజ, శిల్పారామం పరిపాలనాధికారి శ్రీనివాస రెడ్డి, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ విజయలక్ష్మి, ఎస్‌సీ కార్పొరేషన్ ఈడీ ప్రేమ కుమారి, కలెక్టరేట్ లీగల్ సెల్ పర్యవేక్షకుడు లక్ష్మయ్య జిల్లా టూరిజం అధికారి నాయుడు తదితరులు పాల్గొన్నారు.


అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్

ఓటు కోసం ఉత్సాహం.. వేసేందుకు బద్ధకం

- పోలింగ్‌కి దూరంగా గుంటూరు ఓటర్లు
- 70 శాతం లోపే నమోదవుతున్న పోలింగ్
- ఓటు వేయడంపై అవగాహన కల్పిస్తున్నామంటున్న కలెక్టర్



గుంటూరు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో 2014లో పోలింగ్ 65.20 శాతం, 2019లో 65.06 శాతం నమోదైంది. గుంటూరు తూర్పులో 2014లో 68.12 శాతం కాగా, 2019లో అది 69.69 శాతం.. అంటే గత రెండు విడతల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ శాతం చూస్తే 70 శాతం లోపే నమోదైంది. సార్వత్రిక ఎన్నికల్లో గుంటూరు నగర ఓటర్లు బద్ధకిస్తున్నారని ఈ గణాంకాలు తెలియజేస్తున్నాయి. ప్రజలు ఓటుహక్కు పొందడంలో చూపించిన ఉత్సాహాన్ని పోలింగ్ రోజున బూత్‌లకు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవడంలో చూపించడం లేదని అర్థమవుతోంది. దాదాపుగా 30 శాతం మందికి పైగా ఓటర్లు పోలింగ్‌కి దూరంగా ఉంటున్నారు. ఉదయం బూత్‌ల వద్ద రద్దీగా ఉంటున్నప్పటికీ మధ్యాహ్నం నుంచి ఖాళీగా ఉన్నా ఓటర్లు వెళ్లడం లేదు. జిల్లా సగటు పోలింగ్ శాతం కంటే ఇంచుమించు 10 శాతం తక్కువగా గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో ఓటింగ్ జరుగుతున్నది. జిల్లాలో గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలు పూర్తిగా నగరపాలకసంస్థ పరిధిలోనే ఉన్నాయి. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 2,49,428 మంది ఓటర్లుండగా పశ్చిమ నియోజకవర్గంలో 2,75,428 మంది ఉన్నారు. తుది ఓటర్ల జాబితా ప్రచురణ అనంతరం మరికొన్ని వేల ఫారం-6లు వచ్చిన దృష్ట్యా నామినేషన్ల చివరి తేదీ నాటికి ఈ గణాంకాలు కొంచెం పెరిగే అవకాశం ఉన్నది. కాగా జిల్లాలోని వేర్వేరు ప్రాంతాల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి కూడా ఉద్యోగ, ఉపాధి కోసం గుంటూరు నగరానికి వచ్చి నివసిస్తుంటారు. వారిలో కొంతమంది ఇక్కడ ఓటరుగా నమోదై ఉన్నారు. అలానే సొంత ఊళ్లలో కూడా ఓటుహక్కు కలిగి ఉన్నారు. దాంతో పోలింగ్ తేదీన స్వస్థలాలకు వెళ్లి అక్కడ ఓటు హక్కు వినియోగించుకుంటుంటారు. అయితే ఈ దఫా డబుల్, ట్రిపుల్ ఎంట్రీలను చాలావరకు ఎన్నికల సంఘం తొలగించింది. తొలగించే ముందు ఓటర్ల నుంచి ఎక్కడ ఓటు ఉండాలో కూడా వివరణ తీసుకొన్నది. ఇదిలావుంటే పోలింగ్ తేదీన ప్రభుత్వ ప్రైవేటు సంస్థలకు సెలవుదినం. ఈ నేపథ్యంలో చాలామంది ఓటర్లు ఓటు వేయడానికి పోలింగ్ బూత్‌లకు వెళ్లకుండా ఇళ్లల్లో టీవీలు, ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌ఫోన్లకు అతుక్కుపోతున్నారు. మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లో మంచం మీద నుంచి లేవలేని స్థితిలో ఉండి కూడా వృద్ధులు, దివ్యాంగులు పోలింగ్ బూత్‌ల వద్దకు వచ్చి ఓటు వేస్తుంటే కనీసం వారిని చూసి అయినా నగర ఓటర్లు స్ఫూర్తి పొందడం లేదు. గుంటూరు తూర్పు, పశ్చిమలో పోలింగ్ శాతం తక్కువగా ఉంటున్న విషయాన్ని గణాంకాల ద్వారా తెలుసుకున్నామని, ఈ దఫా ఎస్‌వీఈఈపీ కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహిస్తూ ఓటర్లలో చైతన్యం నింపుతామని కలెక్టర్ వేణుగోపాలరెడ్డి తెలిపారు. ఓటుహక్కు కలిగిన వారంతా ఓటు వేయాల్సిందిగా కోరుతున్నామన్నారు. అయితే ఇది ఎంతమేరకు మార్పు తీసుకొస్తుందనేది వచ్చే నెల 13న పోలింగ్ రోజున తేలుతుంది.



మూడు రాజధానులు ముగిసిన అధ్యాయం
- 1580వ రోజుకు చేరిన రైతుల ఆందోళనలు

జంట నగరాల నుంచి తరలిరానున్న ఓటర్లు
- మే 10, 11, 12 తేదీల్లో రైళ్లలో బుకింగ్ అయిపోయిన టిక్కెట్‌లు
- కేవలం ఒక్క వందేభారత్‌లో మాత్రమే ఖాళీలు
- అవి కూడా కొద్ది రోజుల్లో రిజర్వేషన్ అయిపోయే అవకాశం

6 లో..

కొమ్మాలపాటికి పల్నాడు జిల్లా పగ్గాలు



గుంటూరు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌ను పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కే అచ్చెన్నాయుడు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. నియోజకవర్గంలోని పేదల పెన్నిధిగా పెదకూరపాడు నియోజకవర్గంలో మమేకమైన కొమ్మాలపాటికి ఈ పర్యాయం ఎమ్మెల్యే టిక్కెట్టు అధిష్టానం ఇవ్వలేక పోయింది. అయితే అందుకు ప్రతిగా కొమ్మాలపాటికి తగిన ప్రాధాన్యం కల్పించాలని నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. తాము అధికారంలోకి రాగానే కొమ్మాలపాటికి ఎమ్మెల్సీ పదవి కట్టబెడతానని పెదకూరపాడు నియోజకవర్గంలో ఇటీవల జరిగిన సభలో చంద్రబాబు బహిరంగంగా చెప్పారు. పార్టీ అధికారంలోనికి రావడమే ముఖ్యమని భావించిన శ్రీధర్ ఇప్పటికే తనకు బదులుగా సీటు దక్కించుకున్న భాష్యం ప్రవీణ్ విజయానికి అహర్నిశలు పాటుపడుతున్నారు. అందరూ ఊహించిన విధంగానే శ్రీధర్‌కు పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్ష పదవిని అధిష్టానం కట్టబెడుతూ ఆదేశాలు జారీ చేసింది.

టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ శివరామ్



సత్తెనపల్లి, ఏప్రిల్ 14: టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సత్తెనపల్లి నియోజక వర్గ టీడీపీ నేత డాక్టర్ కోడెల శివరామ్‌ను టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. కోడెల శివరామ్ నియామకం పట్ల పలువురు టీడీపీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించిన టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు డాక్టర్ కోడెల శివరాం కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం రాత్రి ఆయన విలేకరులతో మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడుకు డాక్టర్ కోడెల కుటుంబం అంటే ఎంతో అభిమానం అని అన్నారు. తనపై నమ్మకంతో పదవిని అప్పగించిన చంద్రబాబు నాయుడు నమ్మకాన్ని వమ్ముచేయకుండా పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించడమే తన ధ్యేయం అన్నారు. డాక్టర్ కోడెల అభిమానులు పలువురు డాక్టర్ కోడెల శివరాంకు అభినందనలు తెలిపారు.

టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాడిశెట్టి మురళి



గుంటూరు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా తాడిశెట్టి మురళీమోహన్ నియమితుడయ్యారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం ఆదివారం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఉత్తర్వులు జారీచేశారు. ఇటీవలే టీడీపీలో చేరిన మురళీమోహన్‌కు రాష్ట్ర కమిటీలో చోటు కల్పించడం ద్వారా చంద్రబాబు తగిన గౌరవం ఇచ్చారు. వైఎస్ మరణానంతరం జగన్ సమక్షంలో వైసీపీలో చేరిన మురళి ఆ పార్టీ కోసం కష్టపడ్డారు. అయితే సీఎం జగన్ తాడిశెట్టి సోదరులకు ఎలాంటి పదవులు ఇవ్వకుండా అన్యాయం చేశారు. మరోవైపు వైసీపీ పాలనపై ప్రజల్లో తీవ్రవ్యతిరేకత కూడగట్టుకోవడంతో తాడిశెట్టి అనుచరుల విజ్ఞప్తి మేరకు ఇటీవలే టీడీపీలో చేరారు. తనను టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించడంపై తాడిశెట్టి మురళీమోహన్ స్పందిస్తూ అధినేత చంద్రబాబునాయుడుకు, నారా లోకేశ్, రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడుకు, పెమ్మసాని చంద్రశేఖర్, బూర్ల రామాంజనేయులుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని చెప్పారు.

టీడీపీ రాష్ట్ర కమిటీలో పలువురికి పదవులు

- కార్యనిర్వాహక కార్యదర్శిగా నల్లపాటి
- కార్యదర్శులుగా పంగులూరు, కళ్లం



నల్లపాటి రామచంద్ర ప్రసాద్, పంగులూరు అంజయ్య

నరసరావుపేట, ఏప్రిల్14: రాష్ట్ర టీడీపీ కమిటీలో జిల్లాకు చెందిన నేతలు పలువురికి చోటు దక్కింది. కార్యనిర్వాహక కార్యదర్శిగా నరసరావుపేట నియోజక వర్గానికి చెందిన నల్లపాటి రామచంద్రప్రసాద్‌ను నియమించారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం ఆదివారం ఉత్తర్వులు విడుదల చేసింది. గతంలో నల్లపాటి రాష్ట్ర పార్టీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. నరసరావుపేట అసెంబ్లీ టిక్కెట్‌ను కూడా అయన ఆశించారు. మాచర్ల నియోజకవర్గానికి చెందిన కళ్లం రామాంజిరెడ్డి, పంగులూరు అంజయ్యను రాష్ట్ర పార్టీ కార్యదర్శులుగా నియమించారు. తమను నియమించడం పట్ల నల్లపాటి, పంగులూరు, కళ్లంలు పార్టీ అధిష్టానం, జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

వైసీపీకి రాజీనామా చేసిన ఎస్సీ సెల్ నేత



గద్దల వేదమణి

దాచేపల్లి, ఏప్రిల్ 14: వైసీపీ నాయకత్వం నియంతృత్వ పోకడలను వ్యతిరేకిస్తూ కార్మిక నాయకులు, వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు గద్దల వేదమణి పార్టీ పదవులకు, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆదివారం వేదమణి మాట్లాడుతూ వైసీపీలో తాను కొనసాగటం ఇష్టంలేకనే పార్టీకి రాజీనామా చేశానని వివరించారు. డాక్టర్ అంబేడ్కర్ ఇచ్చిన ఆత్మగౌరవం, బడుగు బలహీనవర్గాల అభివృద్ధే ధ్యేయంగా తాము ఆయన బాటలో ప్రయాణం చేస్తామని స్పష్టం చేశారు. త్వరలో తన రాజకీయ నిర్ణయాన్ని ప్రకటిస్తానని వివరించారు.



ఉద్యోగావకాశాలు

- ANDHRALABS & PATH CARE LABS. M.Sc Bio chemistry, B.Sc MLT. Marketing PRO'S & Receptionist. Experienced 2 to 5 years. Walk in interview. Gunturvari thota, 2nd line, old bank Road, kothapeta, Guntur. Ph. No: 9949768929 AJG-184891
- త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 18K. Ph: 9160900024, 9640400073 AJH-002188

అద్దెకు

- రాధిక రెసిడెన్సీ, విజయపురి కాలనీ, 9వ లైన్ హోటల్ వికాస్ ఇన్ దగ్గర జెకెసి కాలేజ్ మెయిన్ రోడ్డు, ట్రిబుల్ బెడ్ రూమ్ హౌస్ ఫర్ రెంట్, 1650 స్క్వేర్ ఫీట్, సంప్ర॥ 98 66 3191 89. RK-2328

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు
ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం :
ఉ॥ 10:00 గం॥ల నుండి
సా॥ 06:00 గం॥ల వరకు
(సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

సదా మీ సేవలో



అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న **ఆంధ్రజ్యోతి**కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు


గుంటూరు 1 టౌన్	- 97036 18725
గుంటూరు 2 టౌన్	- 99854 01056
తెనాలి	- 99854 11202
నరసరావుపేట	- 99854 11206
బాపట్ల	- 99663 35084
పిడుగురాళ్ళ	- 93909 05725
మంగళగిరి	- 93986 73618
అమరావతి	- 95027 86195
పొన్నూరు	- 97042 99094
రేపల్లె	- 99854 12254
చిలకలూరిపేట	- 99639 84109
వినుకొండ	- 99662 50266
మాచర్ల	- 88861 19952
సత్తెనపల్లి	- 91103 23914
ప్రత్తిపాడు	- 63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

జంట నగరాల నుంచి తరలిరానున్న ఓటర్లు

- మే 10, 11, 12 తేదీల్లో రైళ్లలో బుకింగ్ అయిపోయిన టిక్కెట్‌లు
- కేవలం ఒక్క వందేభారత్‌లో మాత్రమే ఖాళీలు
- అవి కూడా కొద్ది రోజుల్లో రిజర్వేషన్ అయిపోయే అవకాశం



చెన్నై ఎక్స్‌ప్రెస్‌లో మే 10, 11, 12 తేదీల్లో రిగ్రెట్

గుంటూరు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): తెలంగాణలోని సికింద్రాబాద్, హైదరాబాద్‌లలో నివసిస్తున్న జిల్లాకు చెందిన ప్రజలు ఓటుహక్కుని వినియోగించుకొనేందుకు భారీగా స్వస్థలాలకు రానున్నారు. మే 13న సోమవారం పోలింగ్ జరగనుండటంతో ఆ నెల 10, 11, 12 తేదీల్లో జిల్లాకు వచ్చేందుకు ఇప్పటికే వేలమంది రైళ్లలో టిక్కెట్‌లు బుకింగ్ చేసుకొన్నారు. ఈ కారణంగా ఆ మూడురోజుల్లో ఒక్క వందేభారత్ మినహా సికింద్రాబాద్‌లో బయలుదేరి గుంటూరు మీదగా ప్రయాణించే ఏ ఒక్క రైలులోనూ ఖాళీలు లేవు. చెన్నై ఎక్స్‌ప్రెస్‌కి అయితే కనీసం వెయిటింగ్ లిస్టులోనూ టిక్కెట్ బుకింగ్ చేసుకొనే అవకాశమే లేకుండా నోబుకింగ్ పడిపోయింది. దీంతో ప్రత్యామ్నాయంగా ఆర్టీసీ, ప్రైవేటుబస్సులు, సొంత వాహనాల్లో ప్రజలు ఓటువేసేందుకు రావాలని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో రద్దీని దృష్టిలో పెట్టుకొని చార్జీలు పెంచేందుకు ప్రైవేటుట్రావెల్స్ ఆపరేటర్లు సిద్ధమయ్యారు.

సికింద్రాబాద్ నుంచి ప్రధానంగా గుంటూరుకు ఇంటర్‌సిటీ, పల్నాడు, ఫలక్‌నుమా, నారాయణాద్రి, నరసపూర్, శబరి, విశాఖ, చెన్నై, డెల్టా, రేపల్లె ఎక్స్‌ప్రెస్‌లు వస్తుంటాయి. దీంతోపాటు వరంగల్ మీదగా గోల్కొండ, ఇంటర్‌సిటీ రైళ్లు వస్తాయి. నంద్యాల మార్గంలోనూ మరో రెండు రైళ్లు గుంటూరుకు చేరతాయి. లింగంపల్లి - విజయవాడ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌లో వెయిటింగ్ లిస్టు మూడు తేదీల్లో 105నుంచి 204 మధ్యన ఉన్నది. ఫలక్‌నుమాలో 200 దాటిపోయింది. జన్మభూమిలో అయితే మే 11వ తేదీన నో బుకింగ్ పడింది. నారాయణాద్రి రైలులోనూ 155వరకు వెయిటింగ్ లిస్టు ఉన్నది. నరసపూర్‌లో మే 11న రిగ్రెట్ 10, 12తేదీల్లో 300 వెయిటింగ్ లిస్టు దాటింది. శబరి, విశాఖ, పల్నాడులోనూ చాంతాడంత వెయిటింగ్ లిస్టులున్నాయి. చెన్నై ఎక్స్‌ప్రెస్‌లో మూడు రోజులు రిగ్రెట్ పడటం ఆశ్చర్యం కలిగిస్తున్నది. డెల్టా, రేపల్లె ఎక్స్‌ప్రెస్‌లోనూ వెయిలింగ్ లిస్టు 203కి చేరింది.

వీటన్నింటిని పరిగణనలోకి తీసుకొంటే మే 10, 11, 12 తేదీల్లో దాదాపుగా 50వేల నుంచి 60వేల మధ్యన ప్రయాణీకులు ఉమ్మడి గుంటూరు జిల్లాలో ని వేర్వేరు ప్రాంతాలకు ఒక్క రైళ్లలో రానున్నారని స్పష్టమౌతున్నది. ఇక బస్సులు, సొంత వాహనాల్లో వచ్చేవారి సంఖ్య కూడా మరో 25వేలకు పైగా ఉండొచ్చని అంచనా. దీని దృష్ట్యా దాదాపుగా 50వేల మందికి పైగానే జంట నగరాల్లో నివసిస్తున్న ఓటర్లు ఇక్కడికి వచ్చి ఓటుహక్కు వినియోగించుకో నున్నారని అంచనా. రెండు రాష్ట్రాల్లోనూ 11 రెండో శనివారం, 12 ఆదివారం, 13 పోలింగ్ డే సెలవుదినాలు కావడంతో ఓటు వేసేందుకు అందరూ తరలి వస్తున్నారు. ఎన్నికల ఫలితాల్లో వీరి ఓట్ల ప్రభావం కూడా ఈ దఫా ఎక్కువగానే ఉంటుందని అంచనా.

మూడు రాజధానులు ముగిసిన అధ్యాయం

- 1580వ రోజుకు చేరిన రైతుల ఆందోళనలు

తుళ్ళూరు, ఏప్రిల్ 14: రాజధాని అమరావతి విషయంలో సీఎం జగన్‌రెడ్డి మాట తప్పి మడమ తిప్పాడని రాజధానికి 33వేల ఎకరాల భూములు త్యాగం చేసిన రైతులు అన్నారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు ధర్నా శిబిరాలు, ఇళ్ల వద్ద నుంచి చేస్తున్న నిరసన దీక్షలు, ఆందోళనలు ఆదివారం నాటికి 1580వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా పలువురు మహిళలు, రైతులు మాట్లాడుతూ అమరావతిని బ్రహ్మాండంగా కడతామని చెప్పిన జగన్‌రెడ్డి మూడు ముక్కల ఆటతో నిర్వీర్యం చేశాడన్నారు. ప్రజావేదిక కూల్చివేతతో ప్రారంభమైన పరిపాలన రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి తీసుకెళ్ళేంత వరకు వచ్చిందన్నారు. మూడు ప్రాంతాల అభివృద్ధి గురించి ఆలోచించకుండా ప్రయోజనం లేని మూడు రాజధానుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. అమరావతి అభివృద్ధిని కాలరాసిన వైసీపీ పాలకులను చిత్తుగా ఓడించాలని విజ్ఞప్తి చేశారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. బిల్డ్ అమరావతి, జై ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలు చేశారు. రాజధాని 29గ్రామాల్లో ఆందోళనలు నిరసనలు కొనసాగుతున్నాయి.



బిల్డ్ అమరావతి అంటూ తుళ్లూరులో నినాదాలు చేస్తున్న మహిళలు రైతులు

ఒక్క రూపాయి కూడా అవినీతికి పాల్పడను

- పవన్ ముందు ప్రమాణం చేసిన డాక్టర్ పెమ్మసాని



తెనాలి వచ్చిన జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌కు స్వాగతం పలుకుతున్న గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

గుంటూరు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): నాకు డబ్బు మీద ఆశ లేదు, కీర్తికాంక్షలు మీద ఆశ అంతకంటే లేదని తెలుగుదేశం పార్టీ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం తెనాలి పర్యటనకు వచ్చిన జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌కు ఆయన పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డాక్టర్ పెమ్మసాని మాట్లాడుతూ తనకు స్వార్థం ఏమాత్రం లేదన్నారు. పవన్ కళ్యాణ్ ముందు ప్రమాణం చేసి చెబుతున్నా వచ్చే 30 సంవత్సరాలు ఒక్క రూపాయి కూడా అవినీతి చేయనన్నారు. ప్రజల అభిమానాన్ని అభివృద్ధి రూపంలో తిరిగి ఇస్తానని చెప్పారు.

రైల్వేస్టేషన్లలో తాగునీటికి ఏర్పాట్లు

- ప్రధాన ప్లాట్‌ఫాంలపై వాటర్ కూలర్లు



రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేసిన కూలింగ్ వాటర్ ట్యాప్‌లు

గుంటూరు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది ఏప్రిల్ నెల నుంచే ఎండలు మండుతుండటం, వడగాడ్పులు వీస్తుండటంతో రైళ్లలో ప్రయాణం చేసేవారు తాగునీటికి ఇబ్బంది పడకుండా రైల్వేశాఖ విస్తృత ఏర్పాట్లుచేసింది. రైళ్లు ఆగే ప్రతీ రైల్వేస్టేషన్‌లోనూ వాటర్ కూలర్లను ఏర్పాటుచేసినట్లు అధికారవర్గాలు తెలిపాయి. అలానే స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతోనూ చల్లని తాగునీటిని అందించే సదుపాయాలను ఏర్పాటు చేశామన్నాయి. రూ.5కే లీటర్ శుద్ధి చేసిన నీటిని విక్రయించే ఆర్‌వో ప్లాంట్లను కూడా 24 గంటలు అందుబాటులో ఉంచుతున్నట్లు పేర్కొన్నాయి. గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలోని అన్ని స్టేషన్లలో తాగునీటి సదుపాయం కల్పించామని డీఆర్‌ఎం ఎం.రామకృష్ణ తెలిపారు. హై లెవల్, గ్రౌండ్ లెవల్ ట్యాంకులలో నీటి లభ్యత పుష్కలంగా ఉండేలా చూసేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేశామని డీఆర్‌ఎం తెలిపారు.

జగన్‌రెడ్డి ఎన్ని డ్రామాలు ఆడినా టీడీపీదే విజయం

- టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ధారునాయక్

గుంటూరు, ఏప్రిల్ 14: జగన్ రెడ్డి మీద రాయితో ఎవరు దాడి చేసినా తప్పు తప్పే దానిని టీడీపీ ఖండిస్తుందని అయితే జగన్ రెడ్డి ఎన్ని డ్రామాలు ఆడినా అంతిమ విజయం టీడీపీదేనని టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ధారూనాయక్ అన్నారు. జగన్ రెడ్డి గత ఎన్నికల్లో కోడి కత్తి డ్రామా, బాబాయి హత్య వంటి నాటకాలలో భాగమే ప్రస్తుత రాయి దాడి అని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. జగన్ జరగని దాడిని జరిగినట్లు ప్రచారం చేసుకొని సానుభూతి కోసం పాకులాడుతున్నారన్నారు. ఇలాంటి కుట్రలు ఎన్ని చేసినా ప్రజలు నమ్మటానికి సిద్ధంగా లేరన్నారు. దాడి జరిగిన నాలుగు నిమిషాల్లోనే క్యాట్ బాల్ ఉపయోగించారు అని వైసీపీ అనుకూల మీడియాకు ఎలా తెలిసింది అని ప్రశ్నించారు. తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్‌లో డీజీపీ, ఇంటిలిజెన్స్ ఐజీ ఆడిన నాటకంలో భాగంగానే ఈ దాడి అని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి మీద దాడి జరిగితే ఇక సామాన్య జనం భద్రత ఈ జగన్ ప్రభుత్వంలో ఎలా ఉందో అందరికి అర్థం అవుతుందన్నారు. జగన్‌రెడ్డి ఈ ఎన్నికలలో ఘోర పరాజయం చవిచూస్తారని అన్నారు.

డాబా పైనుంచి పడి వ్యక్తి మృతి

దాచేపల్లి, ఏప్రిల్ 14: ప్రమాదవశాత్తు డాబా పైనుండి కిందపడి తీవ్రగాయాలపాలై చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం మండలంలోని గామాలపాడు గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రేళ్ల ప్రసాదరావు (40) ఈ నెల 12వ తేదీన డాబాపైన నిద్రిస్తూ మధ్యలో నిద్రలేచి ఏమరుపాటుగా వున్న సమయంలో డాబా పైనుంచి జారిపడి తీవ్రగాయాలపాలయ్యాడు. కుటుంబసభ్యులు గుంటూరు జీజీహెచ్‌కి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. దాచేపల్లి ఎస్‌ఐ శివనాగరాజు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు వున్నారు.

కొలువుదీరిన ఎఫ్‌పీఎస్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం



ప్రమాణ స్వీకారం చేస్తున్న ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర నూతన కార్యవర్గం

గుంటూరు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. ఆదివారం నగరంలోని అరండల్‌పేటలో ఉన్న అసోసియేషన్ హాల్‌లో నూతన అధ్యక్షుడిగా వజ్రాల వెంకట నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎన్.అశోక్ ఆనంద రెడ్డి, కోశాధికారిగా కె.విజయకుమార్, నలుగురు ఉపాధ్యక్షులు, నలుగురు కార్యదర్శులు, 52మంది కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. దీనికి గౌరవాధ్యక్షుడు పోసాని నాగేశ్వరావు అధ్యక్షత వహించారు. రాష్ట్ర అధ్యక్షుడిగా కొత్తగా ఎన్నికైన వెంకట నాగిరెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో డీలర్లకు ఏ సమస్యలు వచ్చినా కూడా వాటిని అందరం కలిసికట్టుగా ఎదుర్కొంటామన్నారు.

సమావేశంలో రసాభాస

సమావేశంలో కొద్దిసేపు రసాభాస జరిగింది. అసోసియేషన్ నూతన కార్యవర్గానికి జరిగిన ఎన్నికల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏకగ్రీవంగా కాకుండా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలానే అసోసియేషన్‌కు రూ.కోటి నిధి ఉందని, జమాఖర్చుల వివరాలు బయట పెట్టాలన్నారు. మధ్యాహ్న భోజన విరామం అనంతరం అసంతృప్తులను బుజ్జగించి వారికి నామినేటెడ్ పదవులు ప్రకటించి ప్రమాణ స్వీకారాన్ని ముగించారు.

'పశ్చిమ' ఎన్నికల పరిశీలకుడిగా మల్లెల రాజేశ్ నాయుడు



గుంటూరు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడిగా చిలకలూరిపేట నియోజకవర్గానికి చెందిన మల్లెల రాజేశ్ నాయుడు నియమితులయ్యారు. ఆ మేరకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటన విడుదల చేశారు.

క్రేన్ ఢీకొని ఆటో డ్రైవర్ మృతి



సలోమాన్ మృతదేహం

మాచర్ల రూరల్, ఏప్రిల్ 14: వెనుకగా వచ్చిన క్రేన్ ఢీకొనడంతో ఆటోడ్రైవర్ మృతిచెందిన ఘటన మాచర్లలో ఆదివారం రాత్రి జరిగింది. రెంటచింతల మండలం తుమ్మకోటకు చెందిన ఆలేటి సలోమాన్(45) ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం రాత్రి తుమ్మకోట నుంచి ప్రయాణికులతో ఆటోలో మాచర్ల పట్టణానికి చేరుకున్నాడు. ఆటోను కూరగాయల మార్కెట్ వద్ద నిలిపి టీ తాగేందుకు పార్కుసెంటర్‌కు వచ్చాడు. రోడ్డు దాటుతుండగా వెనుకగా స్పీడ్‌గా వచ్చిన క్రేన్ బలంగా ఢీకొట్టగా కిందపడిపోయాడు. అతని తలపై నుంచి క్రేన్ దాటింది. దీంతో తల పగిలి సలోమాన్ అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పట్టణ సీఐ శరత్‌బాబు సంఘటనా ప్రదేశానికి చేరుకొని మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. క్రేన్ డ్రైవర్ కొండమల్లి లక్ష్మణస్వామిని అదుపులోకి తీసుకొని పట్టణ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మెల్యే పీఆర్కే ప్రచారంలో గజమాల వేసి వస్తూ..

కాగా పట్టణంలోని 30వ వార్డు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఆదివారం రాత్రి ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి గజమాల వేసేందుకు వైసీపీ శ్రేణులు శ్రీలక్ష్మి క్రేన్ సర్వీసుకు చెందిన ఏపీ39 ఈఈ 5424 నంబరు గల క్రేన్‌ను ఏర్పాటుచేశారు. ఎమ్మెల్యే పీఆర్కేకు గజమాల వేసి ప్రచారం ప్రారంభమయ్యాక తిరిగి వెళ్తూ పార్కు సెంటర్లో సలోమాన్‌ను రోడ్డు దాటుతుండగా ఢీకొట్టి అతని మృతికి కారణమైంది.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



కేదారినాథ్ మృతదేహం

కాకుమాను, ఏప్రిల్ 14: వాహనం ఢీ కొనడంతో ద్విచక్ర వాహనం నడుపుతున్న యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని అప్పాపురంలో ఆదివారం జరిగింది. ఎస్‌ఐ రవీంద్ర కథనం మేరకు... గణపవరపు కేదారినాథ్(19) బైక్‌పై అప్పాపురం నుంచి పెదనందిపాడు వైపు వెళుతున్నాడు. శివారు మలుపులో వేగంగా వస్తున్న టాటా ఏస్ వాహనం ఢీకొంది. దీంతో కేదారినాథ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు కేదార్‌నాథ్‌ది బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలం భీమవరం గ్రామం. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కాకుమాను పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.04
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	130, 139,150
చికెన్ విత్ స్కిన్	248.00
చికెన్ స్కిన్ లెస్	258.00

సానుభూతి కోసమే గులకరాయి డ్రామా: అనగాని



రేపల్లె: ఎన్నికల్లో సానుభూతి కోసమే ముఖ్యమంత్రి జగన్ గులకరాయి డ్రామా ఆడుతున్నారని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆది వారం ఓ లేఖలో పేర్కొన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్‌రెడ్డి ప్రజలకు చెప్పుకోవటానికి ఒక్క మంచిపని చేయకపోగా అవినీతి, అక్రమాలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. ఒక్క పరిశ్రమను తేకపోగా ఒక్క సాగునీటి ప్రాజెక్టు కూడా పూర్తి చేయకుండా రాష్ట్రాన్ని అగాథంలో నెట్టారన్నారు. జగన్‌రెడ్డి చేపట్టిన ఎన్నికల ప్రచారంలో తీవ్ర ప్రజా వ్యతిరేకత వ్యక్తమౌటంతో కొత్త డ్రామాకు తెరలేపారన్నారు. నాలుగు రోజుల్లో సంచలన ఘటన రాష్ట్రంలో జరుగుతుందని ఈ ఘటన ఎన్నికల మూడ్ మార్చివేస్తుందని వైసీపీ నేత అవుతు శ్రీధర్‌రెడ్డి చెప్పిన నాలుగోరోజే ఈ గులకరాయి ఘటన జరగటం ఈ డ్రామాలో భాగం కాదా అని ప్రశ్నించా రు. రానున్న ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

గులకరాయి డ్రామాను ఎవరూ నమ్మరు : యరపతినేని



పిడుగురాళ్ల, ఏప్రిల్ 14: ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్‌రెడ్డి పరదాల చాటున తిరుగుతూ ఇప్పుడు ఎన్నికలకు ముందు సరికొత్త నాటకమైన గులకరాయి డ్రామాను రాష్ట్ర ప్రజలు ఎవరు నమ్మే స్థితిలో లేరని గురజాల ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. పిడుగురాళ్లల్లో యరపతినేని విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 2019 ఎన్నికలకు ముందు కోడికత్తి డ్రామా, వివేక గొడ్డలి వేటు డ్రామాను రాష్ట్ర ప్రజలు ఎవరూ కూడా నమ్మలేదని, దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ కూడా కోడికత్తి కేసులో జగన్ ఆడించిన డ్రామానేనని నిగ్గు తేల్చిందన్నారు. అధికారంలో ఉన్న జగన్ సభకు విద్యుత్ నిలిపివేసి చీకట్లో ఆడిన డ్రామాను చూసి రాష్ట్ర ప్రజలందరూ నిన్ను నమ్మం జగన్ అంటున్నారని అన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్న జగన్‌కు ఉన్న భద్రత, నిఘా అధికారులు, రోప్ పార్టీ ప్రత్యేక బలగాలు, నిరంతరం లైవ్ కార్యక్రమాలు ఉండే సభలను గులకరాయి డ్రామా సమయంలో ప్రత్యక్ష ప్రసారాలు ఎందుకు నిలిపివేశారని ప్రశ్నించారు.

కోడికత్తి తరహాలో గులకరాయి డ్రామా: జీవీ



వినుకొండటౌన్, ఏప్రిల్14: రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి జనాదరణ కోల్పోయి ఎన్నికల సమయంలో ప్రజల సానుభూతి కోసం మరోసారి డ్రామా లకు తెరలేపారని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మండిపడ్డారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ ఆస్కార్ స్థాయి నటనలు, గోబెల్స్‌ను మించిన వైసీపీ ఐప్యాక్ అబద్ధపు ప్రచారాన్ని చూసి నవ్వుకుంటున్నా వారికి సిగ్గు రావడం లేదన్నారు. కేవలం రెండు నిమిషాల వ్యవధిలోని తెలుగుదేశం పార్టీ వారే దాడిచేశారని చిత్రీకరించడం దుర్మార్గం కాదా అని ప్రశ్నించారు. ఘటన జరిగిన వెంటనే వైసీపీ నాయకులు చేతుల్లో పట్టుకున్న ప్లకార్డులను కూడ ముందే సిద్ధం చేసుకున్నారంటే మరింత ఆశ్చర్యంగా ఉందన్నారు. ఈ నాటకం కోసమే కరెంటు కూడా తీసివేశారన్నారు. విజయవాడలో జరిగిన ఘటనలో పెద్ద కుట్ర దాగి ఉందని నాడు కోడికత్తి డ్రామా ఓట్లు కురిపించినట్లే ఈ నాటకంతో జనం మారిపోతారనే భ్రమలో జగన్, ఆ పార్టీ నాయకులు ఉన్నారని ఎద్దేవా చేశారు. కాని ప్రతిసారి కట్టుకథలు నమ్మడానికి ప్రజలు అమాయికులు కాదన్నారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, జగన్మోహన్ రెడ్డి చొరవతో చెరువులు నింపారని అనడం హాస్యస్పదంగా ఉందన్నారు. తాగునీటి పథకానికి 160కోట్లు నిధులు తెస్తే ఖర్చు చేయని అసమర్థ ఎమ్మెల్యే బొల్లా అన్నారు. కార్యక్రమంలో పత్తి పూర్ణ, దానయ్య, షమీమ్, దాసరి కోటేశ్వరరావు, గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

జనాదరణ లేక జగన్నాటకానికి తెర : ధూళిపాళ్ళ




పొన్నూరుటౌన్, ఏప్రిల్14: జనాదరణ లేకపోవటంతో సరికొత్త జగన్నాటకానికి తెర తీసారని మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో నరేంద్రకుమార్ మాట్లాడుతూ జగన్‌పై జరిగిన దాడిని అందరూ ఖండించాలన్నారు. కానీ దాడి జరిగిన పది నిమిషాలోనే మంత్రులు అధికార పార్టీ నాయకులు సోషల్ మీడియాలో తెలుగుదేశం పార్టీపై వ్యతిరేకంగా పోస్టులు పెట్టారన్నారు. రోడ్ షోలో కరెంటు తీసి దాడికి పాల్పడింది అధికార పార్టీ వారేనని ఆరోపించారు. సానుభూతి కోసమే దాడి నాటకానికి తెరలేపారన్నారు. కోడి కత్తి కేసులో తెలుగుదేశం పార్టీ పాత్ర లేదని ఎన్ఐఏ నిర్ధారించిందని చెప్పారు. అలాగే వివేకానంద రెడ్డి హత్య కేసులో ఆ నాడు చంద్రబాబు పాత్ర ఉందని వైసీపీ నాయకులు ఆరోపణలు చేశారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ కేసులో ఇంత వరకు విచారణ ప్రారంభం కాలేదన్నారు. మొన్న కోడి కత్తి డ్రామా ఆడిన వారు ఇప్పుడు రాయి డ్రామా ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు అమలులో ఉన్నప్పటికి వైసీపీ వర్గీయులు రోడ్లపైకి వచ్చి నిరసనలు సాగించారన్నారు. రాబోయే ఎన్నికలో సానుభూతి కోసమే రాయి డ్రామాగా పేర్కొన్నారు.

కొత్త డ్రామాకు తెర తీసిన జగన్: ఆనందబాబు



వేమూరు, ఏప్రియల్ 14: ముఖ్యమంత్రి జగన్ తిరిగి తెరపై కొత్త డ్రామాకు తెర తీయడం జరిగిందని మాజీమంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధినేత కుట్రపూరిత రాజకీయంతో జగన్‌పై రాళ్ళు వేయించారని అసత్యాలు పలకడం సరికాదని ఖండించారు. గతంలో ఎన్నికల ముందు కూడా ఇలాగే ప్రజల నుంచి సానుభూతిని పెంచుకునేందుకు కోడికత్తి కేసును సృష్టించడం జరిగిందన్నారు. అధికారం కోసంగా పూర్తిగా దిగజారి జగన్ ప్రవర్తిస్తున్నాడని అన్నారు. ఎన్నికలకు నెల ముందుగా బాబాయిని దారుణ హత్య చేయించిన జగన్ తిరిగి ఈ రోజున కచ్చితంగా ఎన్నికలకు నెల ముందు రాయి దాడి ఉదంతాన్ని ప్రజల్లోకి తీసుకురావడం తిరిగి అధికారం కోసమే చేస్తున్న ప్రయత్నంలో భాగమన్నారు. ఇలాంటి దుష్ట ఆలోచన మీద ఆధారపడి ఎంత కాలం బతుకుతాడు అని కూడా ప్రశ్నించారు. ప్రజలు ఒక్కసారి నమ్ముతారు కానీ పదే పదే అలాంటి తప్పుడు వ్యవహారాలు చేస్తే నమ్మటానికి ఏ ఒక్కరూ గాజులు తడుక్కొని లేరు అన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి రాష్ట్రానికి భద్రత కల్పించాల్సిన నువ్వే నీకు భద్రత లేదు అని చెప్పుకోవడం సిగ్గు లేదా అని అన్నారు. నీ చేతగాని తనం బట్టబయలు అవుతుందని తెలిపారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఆయన తనయుడు లోకేష్ పర్యటనలో కరెంట్ కట్ చేస్తున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని తక్షణమే జగన్‌పై రాయి విసిరిన ఘటన మీద విచారణ జరిపించి దోషులను శిక్షించడం జరుగుతుందన్నారు.

నాడు కోడి కత్తి.. నేడు గులకరాయి డ్రామా: బ్రహ్మారెడ్డి



మాచర్లటౌన్, ఏప్రిల్ 14: జగన్ యాత్రకు ప్రజా స్పందన లేకపోవడంతో, బస్సు యాత్ర తుస్సుమనడంతో బులుగు మీడియా ఆధ్వర్యాన నెత్తికి రాయి డ్రామా మొదలుపెట్టారని కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ఎన్నికలకు ముందు కోడి కత్తి, బాబాయి హత్యడ్రామాలు ఆడి ప్రత్యర్థులపై నిందలు మోపి జగన్ అధికారంలోకి వచ్చాడని అన్నారు. ఘటన జరిగిన నాలుగో నిమిషానికే బులుగు మీడియాలో క్యాట్‌బాల్‌తో దాడి చేశారని ఎలా చెప్పగలిగారన్నారు. డ్రామా జరిగినప్పుడు చుట్టూ వైసీపీ నేతలు, పోలీసులే ఉన్నారని, నిందితులను ఎందుకు పట్టుకోలేదని అన్నారు. క్యాట్ బాల్‌తో కొడితే కనుబొమ్మల పైనే ఎలా తగులుతుందని, దీనిపై ప్రజలందరికీ అవగాహన ఉందని అన్నారు. ముఖ్యమంత్రిపై జరిగిన దాడి పూర్తిగా విజయవాడ సీపీ వైఫల్యమన్నారు. లేకపోతే కుట్రలో భాగస్వాములా..? గుర్తు తెలియని వ్యక్తులు రాళ్లు విసురుతుంటే భద్రతా వలయం ఏం చేస్తోందని ప్రశ్నిచారు. విజయవాడలో రాత్రి 7 గంటలకు కరెంట్ పోవడం, 8:10 గంటలకు దాడి అంటూ ప్రచారం చేసుకోవడం, 11 గంటలకు కుటుంబ సమేతంగా ఆసుపత్రికి వెళ్లడం ఇదంతా సానుభూతి డ్రామా కాదా అని ప్రశ్నించారు.

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 99854 11213 99854 11225 99854 01877 99854 04047 99854 01614

సానుభూతి కోసమే గులకరాయి డ్రామా

● పశ్చిమ నియోజకవర్గ కూటమి అభ్యర్థి గల్లా మాధవి



ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న గల్లా మాధవి

గుంటూరు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ప్రజల సానుభూతి కోసమే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి గులకరాయి డ్రామాకు తెర తీశారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ కూటమి అభ్యర్థి గల్లా మాధవి అన్నారు. పశ్చిమ కార్యాలయంలో ఆదివారం ఆమెవక్ఫ్ బోర్డు సభ్యులు, మైనార్టీ నేతల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ జగన్‌రెడ్డి ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలకు చెప్పుకోవడానికి ఒక్క మంచి పని కూడా లేదన్నారు. అవినీతి అక్రమాలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి ఇప్పుడు ఎన్నికల్లో ఓడిపోతున్నామన్న భయంతో 'గులక రాయి దాడి' అనే కొత్త డ్రామాకి తెరతీసినట్లు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి తెలిపారు. జగన్ రెడ్డి చేపట్టిన ఎన్నికల ప్రచారంలో తీవ్ర ప్రజా వ్యతిరేకత వ్యక్తం అవటంతో కొత్త డ్రామాలకు వైసీపీ తెరలేపిందని, కోడి కత్తి డ్రామాలు అయిపోయాయి ఇప్పుడు గులకరాయి డ్రామాలు మొదలయ్యాయని ఆమె ఎద్దేవా చేశారు. వక్ఫ్‌బోర్డు జిల్లా సభ్యులు స్టార్ మస్తాన్, షేక్ సుభాని, మీరావలి మాట్లాడుతూ గుంటూరులో వక్ఫ్‌బోర్డు భూములను అన్యాక్రాంతం అవుతోందని తాము ఎన్నోసార్లు మొరపెట్టుకున్న వైసీపీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిందని ఆరోపించారు. ముస్లిం సమాజానికి ఇంత ద్రోహం చేస్తున్న వైసీపీలో తాము ఉండలేమనే భావనతోనే తాము వైసీపీని వీడి తాడికొండ సభలో చంద్రబాబుసమక్షంలో టీడీపీలో చేరామన్నారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో ..

పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో గల్లా మాధవి భారతరత్న, డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె ఘన నివాళులర్పించారు. అనంతరం లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా గల్లా మాధవి మాట్లాడుతూ సామాజిక అణచివేత, కుల వివక్ష వంటి సామాజిక సమస్యల పరిష్కారం, దళిత వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేశారని చెప్పారు. కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు, దళిత నేతలు పాల్గొన్నారు.

అనంతరం సిద్దార్థ గార్డెన్స్‌లో నిర్వహించిన ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ సతీమణి రత్నశ్రీతో కలిసి ఆమె పాల్గొన్నారు.

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో ..

పశ్చిమ నియోజకవర్గంలో వెనుకబడిన ప్రాంతాలను తాను గెలిచిన వెంటనే వాటి అభివృద్ధిని లక్ష్యంగా పనిచేస్తానని గల్లా మాధవి చెప్పారు. డివిజన్ 43వ డివిజన్ బండ్లమూడి గార్డెన్స్ నుంచి ఆమె ప్రచారం ప్రారంభించి ముత్యాలరెడ్డి నగర్, చైతన్య పూరి, సుగాలి కాలనీలో ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ సోదరుడు పెమ్మసాని రవితో కలిసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్, డివిజన్ కార్పొరేటర్ కొమ్మినేని కోటేశ్వరరావు, జమ్ముల వీరాంజనేయులు, సాయికృష్ణప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్య వైశ్యులకు అండగా ఉంటా ..

ఆర్య వైశ్యులకు అండగా ఉంటానని గల్లా మాధవి తెలిపారు. గుంటూరులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో గుంటూరు పార్లమెంట్ ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి గల్లా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ ఆర్య వైశ్యుల సంక్షేమం కోసం కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో ఈరంటి వరప్రసాద్, వనమా నరేంద్ర, కొనకళ్ళ సత్యం, కొత్తూరు వెంకట్ , ఏల్చూరి వెంకటేశ్వర్లు చిట్టిప్రోలు లోకేశ్వర్ రావు, తట్టపర్తి రాంబాబు, సంక బాలాజీ గుప్తా తదితరులు పాల్గొన్నారు

మార్వాడీల సామాజిక సేవ మరువలేనిది

సామాజిక సేవలో మార్వాడీ సంఘాల సేవ మరువలేనిదని టీడీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి, గుంటూరు పార్లమెంటు అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ సతీమణి పెమ్మసాని రత్నశ్రీ అన్నారు. గుంటూరులోని గీతా మందిరంలో నిర్వహించిన మార్వాడీల ఆత్మీయ సమావేశంలో మాధవి, రత్నశ్రీ పాల్గొన్నారు. గల్లా మాధవి, రత్నశ్రీకి మార్వాడీల సాంప్రదాయంలో తలపాగాలు పెట్టి మార్వాడీ, జైన సంఘ పెద్దలు వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గల్లా మాధవి మాట్లాడుతూ సమాజంలో మార్వాడీ సంఘాలు పెద్ద ఎత్తున సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం తన చిన్న తనం నుంచి చూస్తున్నాని చెప్పారు. దేశంకోసం మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు మార్వాడీలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదని, కూటమి అభ్యర్థిగా తనని కూడా గెలిపిస్తే అన్నివిధాలా సహకారం అందిస్తానని చెప్పారు. పెమ్మసాని రత్నశ్రీ మాట్లాడుతూ మార్వాడీ కుటుంబాలు నగరంలోకి వచ్చిన తర్వాత వ్యాపార రంగం మరింత ప్రావీణ్యం సంతరించుకుందన్నారు. రాష్ట్రంలో అధర్మ పాలన కొనసాగుతోంది కాబట్టి ప్రతిఒక్కరు ధర్మం కోసం పోరాటం చేయాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ను గెలిపించేందుకు అందరూ సహకరించాలని కోరారు.



ప్రజా దీవెన యాత్రలో ప్రజలతో మాట్లాడుతున్న నసీర్

ఎన్డీఏ కూటమి గెలుపుతోనే రాష్ట్ర అభివృద్ధి

● టీడీపీ తూర్పు నియోజకవర్గ కూటమి అభ్యర్థి మొహమ్మద్ నసీర్
● గుంటూరు తూర్పులో మూడోరోజు ప్రజా దీవెన పాదయాత్ర

గుంటూరు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి గెలుపొందితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని టీడీపీ తూర్పు నియోజకవర్గ కూటమి అభ్యర్థి మొహమ్మద్ నసీర్ అన్నారు. నియోజకవర్గంలో ఆయన చేపట్టిన ప్రజా దీవెన పాదయాత్ర మూడో రోజు విజయవంతంగా సాగింది. 53వ డివిజన్లో బస చేసిన ఆయన సంజీవ్ నగర్ మసీదులో నమాజ్ ముగించుకొని డివిజన్లోని టీ స్టాల్ దగ్గర 'టీ టైం విత్ నసీర్' కార్యక్రమం ద్వారా ప్రజలను కలుస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ, స్థానిక ముఖ్యులను కలుస్తూ ముందుకు సాగారు. మాజీ కార్పొరేటర్ గొల్ల ప్రభాకర్, వార్డు ప్రెసిడెంట్ ఆనంద్, కార్పొరేటర్ అభ్యర్థిలు బల్లారపు రాజా, ఎర్రమళ్ళ కిరణ్, టీడీపీ, జనసేన, బిజెపి కార్యకర్తల ఘన స్వాగతంతో మూడో రోజు ప్రజా దీవెన పాదయాత్ర 54వ డివిజన్లో రాజీవ్ గాంధీ నగర్‌లోకి ప్రవేశించింది. అంబేద్కర్ జయంతి సందర్భంగా అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసివెంగళరావునగర్, శివ నాగరాజు కాలనీ, అభ్యుదయ నగర్, రాజీవ్ గాంధీ నగర్ మీదగా 56 డివిజన్‌కు చేరుకున్నారు. కార్పొరేటర్ అభ్యర్థి గుడిపల్లి వాణి ఆధ్వర్యంలో గజమాల హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వెంకటాద్రి పేట, చేనేత కాలని మీదగా కొనసాగిన ప్రజా దీవెన పాదయాత్ర స్నేహ నగర్‌లో కొనసాగింది. కార్యక్రమంలో నసీర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ గెలుపుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం. అభివృద్ధికి చిరునామాగా సంక్షేమానికి నిర్వచనంగా రాష్ట్రంలో చంద్రబాబు పాలన సాగిందన్నారు. ప్రజల ఆస్తులు తాకట్టు పెట్టే దుర్మార్గ వైసీపీ పాలనను అంతమందించేందుకు ప్రతి ఒక్కరూ కార్యసిద్ధులై పని చేయాలని మొహమ్మద్ నసీర్ పిలుపునిచ్చారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి చేయడం అంటేనే తెలియని ఎమ్మెల్యే ముస్తఫాను, యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న వారి కుటుంబ సభ్యులకు ప్రజలు రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను, పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ లను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ దాసరి రాజా మాస్టర్, భారతి, పోతురాజు సమత, గుడిపల్లి వాణి, క్లస్టర్ బత్తుల శంకర్, వార్డు ప్రెసిడెంట్ కాలం ముకుందరావు, వేములకొండ శ్రీనివాస్, వజ్రా లక్ష్మి, గుడిపల్లి నవీన్, సముద్రాల గణేష్, కొంగరి కృష్ణ, ఆదం షఫీ, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు..

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీఆర్ అంబేద్కర్

బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి బీఆర్ అంబేద్కర్ అని గుంటూరు తూర్పు నియోజకవర్గ కూటమి అభ్యర్థి మొహమ్మద్ నసీర్ అన్నారు. పాత గుంటూరులోని 8వ డివిజన్లో భారతరత్న, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి అంబేద్కర్‌కు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం ఏరకంగా ముందుకు పోవాలో చూపిస్తూ విధి విధానాలు రాసిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. ఆయన చూపించిన మార్గంలోనే చంద్రబాబు నాయుడు, తాము, టీడీపీ పయనిస్తుందన్నారు. కార్యక్రమంలో అల్లం బాజీ, ఐలా శ్రీనివాసరావు, బోరుగడ్డ మహేష్, జ్యోతుల జస్వంత్, భాస్కర్, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఈవీఎంల తరలింపు ప్రక్రియని పరిశీలిస్తున్న కలెక్టర్, ఆర్వోలు

డీసీల స్ట్రాంగ్ రూంలకు
ఈవీఎంల తరలింపు పూర్తి

గుంటూరు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ఈవీఎంల ప్రథమ ర్యాండమైజేషన్ పూర్తి అయిన నేపథ్యంలో నియోజకవర్గాల వారీగా డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల స్ట్రాంగ్‌రూంలకు పటిష్ఠ పోలీసు బందోబస్తు మధ్యన ఆదివారం తరలించారు. జిల్లాలో సార్వత్రిక ఎన్నికలకు వినియోగించే ఈవీఎం యూనిట్లను నియోజకవర్గాలకు కేటాయింపునకు ఈ 12న కలెక్టరేట్‌లోని వీసీ హాలులో మొదటి ర్యాండమైజేషన్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, ఏడు నియోజకవర్గాలకు సంబంధించిన రిటర్నింగ్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జరిగింది. జిల్లాలోని ఏడు నియోజకర్గాల్లోని పోలింగ్ కేంద్రాలకు పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి రిజర్వుతో సహా అవసరమైన బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్ల సీరియల్ నెంబర్లను ఎన్నికల కమిషన్ ఈవీఎం మేనేజ్మెంట్ సిస్టం పోర్టల్‌లో ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. సీరియల్ నెంబరు ప్రకారం ఈవీఎం యూనిట్లను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం కట్టుదిట్టమైన భద్రత మధ్య సంబంధిత నియోజకవర్గ డిస్టిబ్యూషన్ సెంటర్ స్ట్రాంగ్ రూమ్ లకు వాహనముల ద్వారా పంపే కార్యక్రమం ఆదివారం మధ్యాహ్నం నాటికి పూర్తి చేశారు. జిల్లాలో ఏడు నియోజకవర్గాలకు కలిపి మొత్తం 1884 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ జరగనుంది. ఇందుకోసం అసెంబ్లీ స్థానాలకు 2,293 బ్యాలెట్ యూనిట్లు, 2,293 కంట్రోలింగ్ యూనిట్లు, 2,482 వీవీప్యాట్‌లు వినియోగిస్తారు. పార్లమెంట్ స్థానానికి సంబంధించి కూడా 2,293 బ్యాలెట్ యూనిట్, 2,293 కంట్రోలింగ్ యూనిట్, 2,482 వీవీప్యాట్‌లు వినియోగిస్తారు. అలాగే శాసన సభ నియోజకవర్గాలకు సంబంధించి జిల్లాలో రిజ్వర్ కింద 684 బ్యాలెట్ యూనిట్లు, 6 కంట్రోల్ యూనిట్లు, 260 వీవీప్యాట్లు, పార్లమెంట్ నియోజవర్గానికి సంబంధించి 687 బ్యాలెట్ యూనిట్లు, 8 కంట్రోల్ యూనిట్లు, 282 వీవీప్యాట్లు నిల్వ వున్నాయి.

రాజ్యాధికారాన్ని సాధిస్తాం

గుంటూరు, ఏప్రిల్ 14 : స్థానిక గుంటూరు నగరంలోని బహుజన దళిత ప్రజాసంఘాల ప్రతినిధులు ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సామాజిక న్యాయ కేంద్రం కన్వీనర్ వై కోటేశ్వరరావు(వైకే), తాటికొండ నరసింహారావు, శోభారాణి, విప్పర్ల ముత్తయ్య, కొల్లూరు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



అతిథులను సత్కరిస్తున్న కమ్మజన సేవాసమితి పాలకవర్గ సభ్యులు

సాంకేతికత మెరుగుతో విస్తృత అవకాశాలు

● టీడీపీ యూఎస్ఏ కో-ఆర్డినేటర్ జయరాం

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 14: సాంకేతిక పరిజ్ఞానం మెరుగుపర్చుకుంటే అమెరికాలో విస్తృత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని తానా పూర్వాధ్యక్షులు, ఎన్ఆర్ఐ, టీడీపీ యూఎస్ఏ కో-ఆర్డినేటర్ కోమటి జయరాం అన్నారు. ఆదివారం కుందులరోడ్డులోని కమ్మ జనసేవా సమితిలో జరిగిన ఆత్మీయ సమావేశం,విద్యార్థినుల ముఖాముఖి కార్యక్రమంలో జీడబ్ల్యూ టీసీఎస్ పూర్వాధ్యక్షులు మన్నె సత్యనారాయణతో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సామినేని కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా జయరాం కోమటి మాట్లాడుతూ మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకోవాలని అప్పుడే మంచి అవకాశాలు వస్తాయని సూచించారు. నూతన భవనానికి తమవంతు ఆర్థికసాయం అందిస్తామన్నారు. మరో అతిథి మన్నె సత్యనారాయణ మాట్లాడుతూ వసతిగృహంలో ప్రతి విద్యా ర్థిని జీవితంలో బాగా రాణించి ఈ సంస్థ అభి వృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిం చారు. విద్యార్థినుల భవిష్యత్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. కేజేఎస్ఎస్ అధ్యక్షులు సామినేని కోటేశ్వరరావు మాట్లాడుతూ వసతి గృహ అభివృద్ధికి ఇక్కడ ఉన్న పెద్దలందరూ ఎంతగానో తమ సహాయ సహకారాలు అందించారని గుర్తుచేశారు. అనంతరం అతిథులను పాలకవర్గ సభ్యులను సత్కరించారు. కార్యక్రమంలో గుంటూరు మిర్చియార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు, టీ డీ పీ తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరి సంజయ్, పాలకవర్గ సభ్యులు గోరంట్ల పున్నయ్య చౌదరి, వడ్లమూడి నాగేంద్రం, గంటా పున్నారావు, రాయపాటి గోపాలకృష్ణ, కొత్తపల్లి రమేష్ చంద్ర, పెద్ది సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ మేనిఫెస్టో చూపుతున్న డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్, నాయకులు

బీజేపీ మేనిఫెస్టోతో అందరికి అభివృద్ధి ఫలాలు

● బీజేపీ తూర్పు కన్వీనర్ డాక్టర్ ఉమా శంకర్

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 14: బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ప్రధాని మోదీ ఆధ్వర్యంలో రూపొందించిన మేనిఫెస్టోతో ప్రతి ఇంటికి అభివృద్ధి ఫలాలు చేరతాయని ఆపార్టీ తూర్పు కన్వీనర్ డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్ తెలిపారు. మేనినిఫెస్టో విడుదల సందర్భంగా ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ మేనిఫెస్టోతో మనదేశాన్ని 2047 నాటికల్లా ప్రపంచ దేశాలలో అగ్రగామిగా నిలబెడతామని దీమా వ్యక్తంచేశారు. కార్యక్రమంలో షేక్ రఫీ, కో కన్వీనర్, మండల అధ్యక్షుడు రమణ, ఓబీసీ మోర్చా నాయకులు కామేపల్లి వెంకటేశ్వరరావు, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ గౌస్ పీరా, రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌పై దాడికి ఖండన .. సీఎం జగన్మోహన్ రెడ్డిపై జరిగిన దాడిని ఖండిస్తున్నట్టు ఉమాశంకర్ తెలిపారు. బీజేపీ హింసాత్మక కార్యక్రమాలను, వ్యక్తులను ప్రోత్సహించదని స్పష్టంచేశారు. ఘటనకు సంబంధించి వ్యక్తులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

SUPER HIT నేడే చూడండి



గుంటూరు	-	కీర్తన
గుంటూరు	-	గౌరీ శంకర్
గుంటూరు	-	ఫోనెక్స్ మాల్
గుంటూరు	-	హరిహర మహల్ కాంప్లెక్స్
గుంటూరు	-	వి. ప్లాటినమ్
గుంటూరు	-	పివిఆర్ ఐనాక్స్
గుంటూరు	-	పినీ స్క్వేర్
టంగుటూరు	-	అప్సర
ఒంగోలు	-	గోపి థియేటర్
ఒంగోలు	-	రత్న మహల్
ఒంగోలు	-	రవిప్రియ మాల్
చిలకలూరిపేట	-	సాయి కార్తీక్
సత్తెనపల్లి	-	శ్రీలక్ష్మి
మాచర్ల	-	నాగార్జున కళామందిర్
వినుకొండ	-	అరుణా థియేటర్
అద్దంకి	-	వివిఎస్ఎస్ కాంప్లెక్స్
చీరాల	-	సురేష్ మహల్ కాంప్లెక్స్
చీమకుర్తి	-	కె3కె ప్లెక్స్
తెనాలి	-	మినీ సంఘమేశ్వర
రేపల్లె	-	రాజ్యలక్ష్మి
బాపట్ల	-	శ్రీనివాస
బాపట్ల	-	పిక్చర్ టైమ్
ఇంకొల్లు	-	రామకృష్ణ కాంప్లెక్స్

గుంటూరు జిల్లా - శ్రీ వెంగమాంబ సినిమాస్ 90975 19999
Contact: 98480 44559



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న న్యాయమూర్తులు

ఘనంగా అంబేద్కర్ జయంతి

గుంటూరు(లీగల్), ఏప్రిల్ 14: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని జిల్లాకోర్టు ఆవరణలో ఆదివారం ఘనంగా నిర్వ హించారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి రాధాకృష్ణ కృపాసాగర్, జిలా న్యాయమూర్తి పార్థసారధి పాల్గొని అంబే ద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

పోలీస్ కార్యాలయంలో...

గుంటూరు : ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. అడ్మిన్ అడిషనల్ ఎస్పీ జీవీ రమణమూర్తి, ఏఆర్ అడిషనల్ ఎస్పీ హనుమంతు, డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డీసీఆర్బీ డీఎస్పీ శ్రీనివాసరావు, ఆర్ఐలు పాల్గొన్నారు.

జిల్లా జైలులో సూపరింటెండెంట్ కే.రఘు ఆధ్వర్యంలో జైలర్ బీ.తేజేశ్వరరావు, డిప్యూటీ జైలర్లు ఏ. కళ్యాణ్‌బాబు, కే.అశోక్, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులరిపంచారు. సూపరింటెండెంట్ మాట్లాడుతూ ఖైదీల దిద్దుబాటు సౌకర్యాల పరిధిలోనూ, మరింత సమగ్రమైన, సమానమైన సమాజాన్ని పెంపొందించడంలో అంబేద్కర్ రచనలు, బోధనలను స్వీకరించడం ప్రాముఖ్యతను వివరించారు.



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పోలీస్ అధికారులు

ఓటమి భయంతోనే
కోడికత్తి లాంటి డ్రామాలు

● టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు

గుంటూరు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ఓటమి భయంతోనే సానుభూతి కోసం ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కోడికత్తి లాంటి డ్రామాలకు తెరలేపాడని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు విమర్శించారు. పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలు దగ్గరపడేకొద్ది జగన్‌లోని ఆస్కార్ నటుడు బయటకు తన్నుకొస్తున్నాడని ఎద్దేవా చేశారు. వైసీపీ నేతలకు దమ్ము ధైర్యం ఉంటే ఈ కేసును సీబీఐకి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని సవాల్ విసిరారు. నందిగామలో చంద్రబాబుపై రాళ్ళ దాడికి పాల్పడటమేకాక ఆయన ముఖ్య భద్రతాధికారి మధుని తీవ్రంగా గాయపరిచినప్పుడు, యర్రగొండపాలెంలో ఎన్ఎస్‌జీ గార్డు తలకి కుట్లు పడే విధంగా దాడికి పాల్పడినపుడు కేంద్ర, రాష్ట్ర పోలీసులు ఎక్కడ నిద్ర పోతున్నారని ప్రశ్నించారు. 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగి, జాతీయ భద్రతా దళాల రక్షణలో ఉన్న ప్రతిపక్షనేత చంద్రబాబుపై అనేక సార్లు వైసీపీ రౌడీ మూకలు నేరుగా దాడులకు దిగితే కేంద్ర, రాష్ట్ర పోలీసు వ్యవస్థలు ఏంచర్యలు తీసుకున్నాయో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చి పక్షం రోజులు దాటుతున్నా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ అఫ్‌పోలీసు అత్యంత అప్రజాస్వామికంగా వ్యవహరిస్తూ జగన్ చేతులో కీలుబొమ్మల్లా మారినా వారిపట్ల కేంద్ర ఎన్నికల కమిషన్ ఎందుకు మీనమేషాలు లెక్కబెడు తుందని ప్రశ్నించారు. సమావేశంలో కార్పొరేటర్ కొమ్మినేని కోటేశ్వరరావు, జిల్లా మైనార్టీ సెల్ నేత పఠాన్ అస్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు అంబేద్కర్

● టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ

గుంటూరు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): భారత దేశ చరిత్రలో చిరస్మరణీయుడు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ అన్నారు. అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆదివారం గుంటూరులోని తన కార్యాలయంలో అంబేద్కర్‌కి నివాళులు అర్పించారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పించారు. ఆదివారం లాడ్జీ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దారా అంబేద్కర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర, శీలం కోటేశ్వర రావు, కృపామని, మహా లక్ష్మయ్య, బూసి స్టాలిన్ బాబు, బీమినేని చంద్రశేఖర్, చెరుకూరి తిరుపతిరావు తిదితరులు నివాళులర్పించారు.

అశ్రునీరాజనం



చెరగని చిరునవ్వుతో మంచికి
మారుపేరుగా నిలచిన ఆదర్శ గృహిణి,
మాకు అత్యంత ఆత్మీయులు, మిత్రులు అయిన
శ్రీ ఉప్పుటూరి రామ్ చౌదరి గారి తల్లి గారు
శ్రీమతి ఉప్పుటూరి
సీతామహాలక్ష్మి గారి
మరణంపట్ల చింతిస్తూ
వారి ఆత్మకు శాంతి కలగాలని
ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాం.
వారి కుటుంబ సభ్యులకు
మా ప్రగాఢ సానుభూతి
తెలియజేస్తున్నాం.

జననం: 01-12-1957 మరణం: 05-04-2024

కీ॥శే॥ శ్రీమతి ఉప్పుటూరి సీతామహాలక్ష్మి గారు

KALYANI ADS

కమ్మజన సేవాసమితి బాలికల వసతి గృహం పాలక మండలి

సామినేని కోటేశ్వరరావు ప్రెసిడెంట్	మల్లెల హరేంద్రనాథ్ చౌదరి వైస్ ప్రెసిడెంట్	వడ్లమూడి నాగేంద్రం వైస్ ప్రెసిడెంట్
చుక్కపల్లి రమేష్ సెక్రటరీ	గోరంట్ల పున్నయ్య చౌదరి ట్రెజరర్	గుంటుపల్లి కోటేశ్వరరావు జాయింట్ సెక్రటరీ
మర్రిపూడి సీతారామయ్య జాయింట్ సెక్రటరీ	వడ్లమూడి శివరామకృష్ణయ్య మెంబర్	రాయపాటి గోపాలకృష్ణ మెంబర్

ఘంటా పున్నారావు మెంబర్	పెద్ది సాంబశివరావు మెంబర్	వంకాయలపాటి బలరామకృష్ణయ్య గౌరవ ప్రెసిడెంట్	కన్నెగంటి బుచ్చయ్య చౌదరి గౌరవ అడ్వైజర్

అశ్రుతాంజలి



కీ॥శే॥ శ్రీమతి ఉప్పుటూరి సీతామహాలక్ష్మి గారు
మాజీ జెడ్పీటీసీ, పుల్లడిగుంట, వట్టిచెరుకూరు మండలం

మాటలకందని అప్యాయతానురాగాలతో మంచికి మారుపేరుగా
మా అందరి హృదయాలలో చెరగని ముద్రవేసి మా కుటుంబ ఉన్నతికి
అహర్నిశలు శ్రమించి ఆకస్మికంగా మమ్మల్ని వీడి దైవ సన్నిధికి చేరిన
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తూ..

భర్త: ఉప్పుటూరి చినరాములు

కుమారుడు - కోడలు: ఉప్పుటూరి రామ్ చౌదరి - బిందు USA
నాగప్రణీత్, అక్షర, USA

కుమార్తె - అల్లుడు: ఉప్పుటూరి సుశీల - రాజ USA
హితార్థ, ఇషాన్, USA

మరియు కుటుంబ సభ్యులు

పెద్దకర్మ: ఈరోజు (15-04-2024 సోమవారం) వట్టిచెరుకూరు (మం), పుల్లడిగుంట గ్రామంలోని మా స్వగృహము నందు జరుగును. కావున తెలియజేయడమైనది.

దిక్సూచి DIKSUCHI

ఇండియన్ హిస్టరీ

గుప్తుల కాలంలో సామాజిక, ఆర్థిక పరిస్థితులు



భారతదేశ చరిత్రలో గుప్తుల కాలాన్ని పరిశీలించే క్రమంలో ఆనాటి సామాజిక, ఆర్థిక తదితర పరిణామాలను తరచి చూడాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా పోటీ పరీక్షలు రాసే అభ్యర్థులు వీటిని మరింత లోతుగా తెలుసుకోవాలి.

గుప్తుల కాలం నాటి సమాజంలో నాలుగు వర్ణాలతో పాటు 'చండాలులు' అనే పంచమ వర్ణం ఏర్పడింది. దీనిని ఫాహియాన్ 'అంటరాని వర్ణం'గా పేర్కొన్నాడు. వర్ణాశ్రమ ధర్మాలు ఉండేవి. అయినప్పటికీ 'వర్ణ సంకర' విధానం కొనసాగింది. వర్ణాశ్రమ ధర్మం కాపాడటానికి 'అభయదత్తుడు' అనే ఉద్యోగిని రాజు నియమించాడు. శాతవాహనుల మాదిరిగానే వీరు కూడా బ్రాహ్మణులకు అగ్రహారాలు(గ్రామాలు) దానంగా ఇచ్చేవారు.

గుప్తుల కాలంలో స్త్రీ స్వేచ్ఛ తగ్గిపోయింది. సతీసహగమనం, బాల్య వివాహాలు, బహుభార్యత్వం వంటి అనాచారాలు కొనసాగాయి. అనులోమ, ప్రతిలోమ వివాహాలు ఉండేవి. పురుషులు అధిక వర్ణం స్త్రీలను వివాహాలు చేసుకోవడాన్ని ధర్మశాస్త్రాలు నిషేధించాయి. క్రీ.శ.510లో 'ఎరాన్' శాసనాన్ని భానుగుప్తుడు చెక్కించాడు. దీనిలో సతీసహగమనం, దేవదాసి ఆచారం ఉన్నట్లు రాసి ఉంది. సమాజంలో శెట్టిలు(వ్యాపారులు), జితిక అనే వృత్తిపనివారు ఉన్నారని 'భితారి' శాసనంలో రాశారు. సేద్య బానిసలు, జాజ్‌మని అనే వ్యవస్థకు గుప్తుల కాలంలోనే పునాది పడింది. ఈ వ్యవస్థకు గల కారణాలు 'ఇండోర్' శాసనంలో ఉన్నాయి.

నలంద విశ్వవిద్యాలయం

దీనిని కుమారగుప్తుడు నిర్మించాడు. తరవాత పుష్యభూపతి వంశంలో హర్షుడు ఈ విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ కేంద్రంగా అభివృద్ధి చేశాడు. ఆ తరవాత పాలరాజులకు చెందిన ధర్మపాలుడు కూడా ఈ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేశాడు. సంస్కృతంలో 'నలం' అంటే జ్ఞానం లేదా పద్మం అని, 'ద' అంటే ఇవ్వడం అని అర్థం. నలంద విశ్వవిద్యాలయంలో మూడు గొప్ప గ్రంథాలయాలు ఉన్నాయి. వీటికి తురుష్కరాజులు సహాయం చేశారు. 12వ శతాబ్దంలో భక్తియార్ ఖిల్జీ చేతిలో ఈ విశ్వవిద్యాలయం పతనం చెందింది.



ఆర్థిక విధానం

భూములను సామంతులకు, ఉద్యోగులకు, బ్రాహ్మణులకు దానాలుగా ఇవ్వడం వల్ల రాజుకు భూమిపై అధికారం తగ్గింది. రాజుకు, సాగుచేసే సామాన్య రైతుకు మధ్య అనేక మంది మధ్యవర్తులు ఉండటంతో ఫలితాన్ని అనుభవించే భూస్వామ్య వ్యవస్థ ఏర్పడింది. ఈ భూస్వామ్య వ్యవస్థ గురించి 'భితారి' శాసనంలో రాశారు. 'సార్థవాహనులు' అనే సంచార వర్తకులు కూడా నగరాల్లో ఎక్కువగా ఉండేవారు. రైతులపై హిరణ్య(నగదు పన్ను); కొనుగోలు మీద వేసే క్లిప్త, ఉపక్లిప్త పన్నులు; అమ్మకపు పన్ను; వ్యవసాయానికి వాడుకునే నీటిపై వేసే వత భూత పన్ను గుప్తుల కాలంలో విధించేవారు.

భూ విభజన: భూములను ఖిల్ల(వ్యవసాయ), క్షేత్ర(నివాస), స్థల(అటవీ) అని మూడు రకాలుగా విభజించారు.

నాణేలు: కంస, సిక్క

విదేశీ వాణిజ్యం: గుప్తులు ఎక్కువగా ఆగ్నేయాసియా దేశాలతో వర్తక వాణిజ్యాలు నిర్వహించేవారు. అరికమేడు, ముజ్రిస్, కావేరి రేవు పట్టణాలు ప్రసిద్ధి. పర్షియా, అరేబియా, ఆఫ్ఘనిస్థాన్ దేశాల నుంచి గుర్రాలను దిగుమతి చేసుకునే వారు.

మత విధానం

వైదిక మతం పునరుద్ధరించారు. క్రతువులు, యజ్ఞయాగాలు పెరిగాయి. వేదాలు వినడం, ఇతిహాసాలు చదవడానికి శూద్రులకు అవకాశం కల్పించారు. దశావతారాలు, త్రిమూర్తులను నాటి ప్రజలు పూజించేవారు. బౌద్ధ, జైన మత సూత్రాలను హిందూ మతం గ్రహించింది. శైవ మతానికి ఆదరణ పెరిగింది. మూఢ నమ్మకాలు కూడా పెరిగాయి. విగ్రహారాధన స్థిరపడింది.

వైష్ణవం: ఈ మతంలో నూతన శాఖలు ఏర్పడ్డాయి. పంచ రాత్రి, వైఖానస మొదలైన శాఖలు ఏర్పడ్డాయి. రెండో చంద్రగుప్తుడు పరమ భాగవతుడని పేరు పొందాడు.

శైవం: శైవంలో తాంత్రిక శాఖలు, భక్తి శాఖలు ఏర్పడ్డాయి. వీటిని కాపాలిక, కాలాముఖ శాఖలు అనేవారు. మితవాద శాఖలు కూడా ఉండేవి. శివున్ని లింగ రూపంలో పూజించడం ప్రారంభించారు. ఇది మొదట కశ్మీర్‌లో ప్రారంభమైంది. అభినవ గుప్తుడు త్రిక అనే శాఖను ప్రారంభించాడు. వసుగుప్తుడు ప్రత్యాబిజ్ఞా అనే శైవ శాఖను ప్రారంభించాడు.

జైన మతం: అనేక జైన స్థావరాలు నిర్మించారు. గుజరాత్‌లో జైనమతం అభివృద్ధి చెందింది.

బౌద్ధ మతం: అనేక ప్రాంతాల్లో బౌద్ధ విహారాలు నిర్మించారు. బుద్ధగయలో బౌద్ధ విహారం నిర్మించడానికి శ్రీలంక రాజు మేఘవర్ణుడికి సముద్రగుప్తుడు అనుమతించి పరమత సహనం చాటాడు. మథుర, సార్‌నాథ్, కోశాంబి మొదలైనవి బౌద్ధ కేంద్రాలుగా అభివృద్ధి చెందాయి. అసంగుడు, పరమార్థుడు, దిగ్నాగుడు ఈ కాలపు గొప్ప బౌద్ధ పండితులు.

గుప్తుల పరమత సహనం: గుప్తులు హిందూ మతాభిమానులైనా...పరమత సహనం చూపారు. బౌద్ధ, జైనులకు పదవులు ఇచ్చారు. దానాలు చేశారు. విరాళాలు ఇచ్చారు. రెండో చంద్రగుప్తుని సేనాని 'అమరక దేవుడు' బౌద్ధుడు.

ఏపీపీఎస్సీ పరీక్షల ప్రత్యేకం

సాహిత్యం

గుప్తుల కాలం సాహిత్యానికి స్వర్ణయుగం అని చెప్పవచ్చు. సముద్రగుప్తుడు స్వయంగా కవి. అతనికి 'కవిరాజు' అనే బిరుదు ఉండేది. రెండో చంద్రగుప్తుని కాలంలో 'నవరత్నాలు' అని పేరుపొందిన కవులు ఉండేవారు. వారిలో ప్రపంచ ప్రఖ్యాతి చెందిన కాళిదాసు ఒకరు. ఈయన రాసిన 'అభిజ్ఞాన శాకుంతలం' గ్రంథాన్ని సర్ విలియం జోన్స్ ఆంగ్లంలోకి అనువదించాడు. 'మాళవికాగ్నిమిత్రం' నాటకంలో ఉజ్జయిని రాకుమార్తె మాళవికను మగధ యువరాజు అగ్నిమిత్రుడు చేసుకున్న వివాహం(రాక్షస వివాహం) గురించి కాళిదాసు అద్భుతంగా రాశాడు.

గుప్తుల కాలంలో కొనసాగిన సాహిత్య సేవను చరిత్రకారులు గ్రీస్‌లోని పెరిప్లస్ యుగంతో, రోమ్‌లోని అగస్టస్ యుగంతో, ఇంగ్లాండ్‌లోని ఎలిజబెత్ యుగంతో పోల్చారు. గుప్త రాజులు సంస్కృత, సాహిత్య రంగాల్లో చేసిన సేవల వల్లనే వారి యుగానికి స్వర్ణయుగం అనే పేరు వచ్చింది. గుప్త చక్రవర్తులు స్వయంగా పండితులు. అలహాబాద్ ప్రశస్తి శాసనంలో కావ్యశైలిలో హరిసేనుడు అద్భుతంగా రాశాడు.

నవరత్నాలలో ఒకడైన కాళిదాసు రఘువంశం, కుమార సంభవం, మేఘసందేశం అనే కావ్యాలు రాశాడు. అదేవిధంగా ఇతర కవుల గ్రంథాలు... శూద్రకుడు - మృచ్ఛకటికం; విశాఖదత్తుడు- ముద్రా రాక్షసం, దేవీచాంద్రగుప్తం; భానుడు- వాసవదత్త, విష్ణుశర్మ- పంచతంత్రం మొదలైనవి. అమరసింహుడు 'అమరకోశం' అనే వ్యాకరణ గ్రంథాన్ని రాశాడు. కామాంధకుడు 'నీతి శాస్త్రం' రచించాడు. ఇది గుప్తుల కాలంలో వచ్చిన రాజకీయ గ్రంథం. మౌర్యుల అర్థశాస్త్రంతో పోల్చదగినది.

వేదాంత శాస్త్రాలు: ఈ కాలంలో అద్భుతమైన గ్రంథాలు వచ్చాయి. అసంగుడు బౌద్ధ గ్రంథాలపై వ్యాఖ్యానాలు రాయగా, దిగ్నాగుడు ప్రమాణచముచ్చేయం రాసి తర్కశాస్త్ర పితగా ప్రసిద్ధి చెందాడు. అష్టాదశ పురాణాలను ఈ కాలంలోనే రాశారు. మనుధర్మశాస్త్రం, యజ్ఞవల్క్యస్మృతి మొదలైనవి ఈ కాలంనాటి ప్రముఖ గ్రంథాలు.

విజ్ఞానశాస్త్ర గ్రంథాలు: గుప్తుల కాలంలో సాహిత్యంతోపాటు విజ్ఞాన శాస్త్రం కూడా అభివృద్ధి చెందింది. గణిత, ఖగోళ, భౌతిక, వైద్యశాస్త్రాలు అభివృద్ధి చెందాయి. దశాంశ పద్ధతి, సున్నా విలువలు వాడుకలోకి వచ్చాయి. రెండో చంద్రగుప్తుడు ఉజ్జయినిలో నక్షత్రశాలను నెలకొల్పాడు. మెహరోలిలో నక్షత్రాల పరిశీలన కోసం వరహమిహిరుడికి రెండో చంద్రగుప్తుడు ఎత్తయిన ఇనుప స్తంభం నిర్మించి ఇచ్చాడు. రోమక, జాతక, లఘు అనే గణితశాస్త్ర గ్రంథాలను వరహమిహిరుడు రాశాడు. అదేవిధంగా బృహత్‌సంహిత గ్రంథంలో భూగోళ, ఖగోళ, జ్యోతిష, వృక్ష శాస్త్రాల గురించి రాశాడు. ఆర్యభట్టీయం, సూర సిద్ధాంతాలను ఆర్యభట్టు రచించాడు. వీటిలో సూర్య, చంద్ర గ్రహణాల గురించి వివరించాడు. వాగ్భటుడు వైద్యంలో అష్టాంగ సంగ్రహం అనే గ్రంథం రాశాడు. పాలకశ్యపుడు హస్త్యాయుర్వేదంలో పశు వైద్యం గురించి రాశాడు. ధన్వంతరి, శుశ్రుతుడు గుప్తుల కాలంలో గొప్ప వైద్యులు.


డాక్టర్ ఐ. నీలా
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల, సూర్యాపేట.

రీజనింగ్

కోడింగ్ - డీకోడింగ్

పోటీపరీక్షల ప్రత్యేకం

పార్ట్-3

1. ఒక కోడ్ భాషలో MERITను 7, 18, 9, 22, 14గా రాశారు. అదే కోడ్ భాషలో PONDSను ఏ విధంగా రాస్తారు?

ఎ) 11, 12, 23, 13, 8 బి) 11, 13, 12, 8, 23 సి) 8, 23, 13, 12, 11 డి) ఏదీకాదు

సమాధానం: (సి)

వివరణ: MERIT అనే పదంలోని అక్షరాలకు అపసవ్యదిశలో వర్ణమాల ప్రకారం సంఖ్యలు వరుసగా M అనగా 14వ అక్షరం, E అనగా 22, R అనగా 9, I అనగా 18, T అనగా 7. ఈ సంఖ్యలను రివర్స్ చేయగా 7, 18, 9, 22, 14. ఇదే విధంగా PONDS అనే పదాల్లోని అక్షరాలకు అపసవ్యదిశ వర్ణమాల ప్రకారం సంఖ్యలు వరుసగా P అనగా 11, O అనగా 12, N అనగా 13, D అనగా 23, S అనగా 8. కావున 8, 23, 13, 12, 11 అనగా 'సి' సమాధానం అవుతుంది.

2. ఒక కోడ్ భాషలో LUNCHను 58గా రాశారు. అదే కోడ్ భాషలో FRUITను ఏ విధంగా రాస్తారు?

ఎ) 74 బి) 68 సి) 72 డి) ఏదీకాదు

సమాధానం:(ఎ)

వివరణ: LUNCH అనే పదంలోని అక్షరాలకు వర్ణమాల ప్రకారం గల సంఖ్యలను కూడగా L అనగా 12, U అనగా 21, N అనగా 14, C అనగా 3, H అనగా 8, 12+21+14+3+8=58. ఇదే విధంగా PONDS అనే పదంలోని అక్షరాలకు వర్ణమాల ప్రకారం గల సంఖ్యలను కూడగా F అనగా 6, R అనగా 18, U అనగా 21, I అనగా 9, T అనగా 20. కావున 6 +18+21 + 9 + 20=74 సమాధానం అవుతుంది.

3. ఒక కోడ్ భాషలో BIGను 324గా రాశారు. అదే కోడ్ భాషలో ACTను ఏ విధంగా రాస్తారు?

ఎ) 576 బి) 529 సి) 676 డి) ఏదీకాదు

సమాధానం: (ఎ)

వివరణ: BIG అనే పదంలోని అక్షరాలకు వర్ణమాల ప్రకారం గల సంఖ్యలు 2, 9, 7 వీటిని కూడగా 2+9+7=18. ఈ 18 వర్గం (స్క్వేర్) 324. అదే విధంగా ACT అనే పదంలోని అక్షరాలకు వర్ణమాల ప్రకారం గల సంఖ్యలు 1, 3, 20 వీటిని కూడగా 1+3+20=24. ఈ 24 వర్గమే (స్క్వేర్) 576.

4. ఒక కోడ్ భాషలో AIMను 251గా రాశారు. అదే కోడ్ భాషలో INKను ఏ విధంగా రాస్తారు?

ఎ) 416 బి) 398 సి) 264 డి) ఏదీకాదు

సమాధానం: (బి)

వివరణ: AIM అనే పదంలోని అక్షరాలకు వర్ణమాల ప్రకారం గల సంఖ్యలు 1, 9, 13. వీటి విడివిడి వర్గాలను కూడగా అనగా $1^2, 9^2, 13^2$ = 1+81+169=251 అదే విధంగా INK అనే పదంలోని అక్షరాలకు వర్ణమాల ప్రకారం గల సంఖ్యలు 9, 14, 11. వీటి విడివిడి వర్గాలను కూడగా అనగా $9^2, 14^2, 11^2$= 81+196+121=398 సమాధానం అవుతుంది.

5. ఒక కోడ్ భాషలో HATను 160గా రాశారు. అదే కోడ్ భాషలో 'PAN'ను ఏ విధంగా రాస్తారు?

ఎ) 224 బి) 242 సి) 422 డి) ఏదీకాదు

సమాధానం: (ఎ)

వివరణ: HAT అనే పదంలోని అక్షరాలకు వర్ణమాల ప్రకారం గల సంఖ్యలు 8, 1, 20. వీటిని గుణించగా 8x1x20=160 అదే విధంగా PAN అనే పదంలోని అక్షరాలకు వర్ణమాల ప్రకారం గల సంఖ్యలు 16, 1, 14 వీటిని గుణించగా 16x1x14 = 224 సమాధానం అవుతుంది.

6. ఒక కోడ్ భాషలో PLANEను 96గా రాశారు. అదే కోడ్ భాషలో SOLVEను ఏ విధంగా రాస్తారు?

ఎ) 142 బి) 144 సి) 146 డి) ఏదీకాదు

సమాధానం: (సి)

వివరణ: PLANE అనే పదంలోని అక్షరాలకు వర్ణమాల ప్రకారం గల సంఖ్యలు P అనగా 16, L అనగా 12, A అనగా 1, N అనగా 14 E అనగా 5 వీటిని కూడగా 16+12+1+14+5=48కి రెట్టింపు 96. అదే విధంగా SOLVE అనే పదంలోని అక్షరాలకు వర్ణమాల ప్రకారం గల సంఖ్యలు S అనగా 19, O అనగా 15, L అనగా 12, V అనగా 22, E అనగా 5 వీటిని కూడగా 19+15+12+22+5=73 కి రెట్టింపు 146 సమాధానం అవుతుంది.

7. ఒక కోడ్ భాషలో SMART ను 128గా రాశారు. అదే కోడ్ భాషలో RANGEను ఏ విధంగా రాస్తారు?

ఎ) 180 బి) 160 సి) 168 డి) ఏదీకాదు

సమాధానం: (ఎ)

వివరణ: SMART అనే పదంలోని అక్షరాలకు అపసవ్య దిశ వర్ణమాల ప్రకారం సంఖ్యలు వరుసగా S అనగా 8, M అనగా 14, A అనగా 26, R అనగా 9, T అనగా 7. వీటిని కూడగా 8+14+26+9+7=64కి రెట్టింపు 128. ఇదేవిధంగా RANGE అనే పదంలోని అక్షరాలకు అపసవ్యదిశలో వర్ణమాల ప్రకారం సంఖ్యలు R అనగా 9, A అనగా 26, N అనగా 13, G అనగా 20, E అనగా 22 వీటిని కూడగా 9+26+13+20+22=90 రెట్టింపు 180 సమాధానం అవుతుంది.

8. ఒక కోడ్ భాషలో LIKEను 33గా రాశారు. అదే కోడ్ భాషలో EARNను ఏ విధంగా రాస్తారు?

ఎ) 34 బి) 38 సి) 37 డి) ఏదీకాదు

సమాధానం: (ఎ)

వివరణ: LIKE అనే పదంలోని అక్షరాలకు వర్ణమాల ప్రకారం గల సంఖ్యలను కూడగా 12+9+11+5=37. ఇచ్చిన పదంలో 4 అక్షరాలు ఉన్నాయి. కావున 37 నుంచి 4 తీసివేస్తే 37-4=33. అదే విధంగా EARN అనే పదంలోని అక్షరాలకు వర్ణమాల ప్రకారం గల సంఖ్యలను కూడగా 5+1+18+14=38. ఇచ్చిన పదంలో 4 అక్షరాలు ఉన్నాయి. కావున 38 నుంచి 4 తీసివేస్తే 38-4=34 సమాధానం అవుతుంది.


డాక్టర్ పండిటి మీనాక్షి పవన్
సీనియర్ ఫ్యాకల్టీ

దక్షిణ భారత్‌కూ బుల్లెట్ రైలు

- 'ఒకే దేశం ఒకే ఎన్నిక' నిర్వహిస్తాం..
- ఇంటింటికీ నీరు, పైప్‌లైన్‌తో గ్యాస్
- అన్నదాతలందరికీ డ్రోన్లు
- ఉమ్మడి పౌరస్మృతి అమలు చేస్తాం
- బీజేపీ ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీలు



బీజేపీ మ్యానిఫెస్టోను విడుదల చేస్తున్న మోదీ, నడ్డా, రాజ్‌నాథ్‌సింగ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): గత పదేళ్లలో సాధించిన ప్రగతిని వివరిస్తూ.. మళ్లీ అధికారంలో వస్తే ఐదేళ్లలో ఏం చేస్తామో చెబుతూ.. దేశ ప్రగతి, యువత, మహిళలు, పేదలు, రైతులు, కార్మికుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ రూపొందించిన బీజేపీ లోక్‌సభ ఎన్నికల మ్యానిఫెస్టోను ఆ పార్టీ అగ్రనేతలు ఆవిష్కరించారు. మోదీకి గ్యారెంటీ శీర్షికతో ఉన్న ఈ మ్యానిఫెస్టోను ఢిల్లీలోని కేంద్ర కార్యాలయంలో ఆదివారం మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ దక్షిణాదికీ బుల్లెట్ రైలు సేవలను విస్తరిస్తామని హామీ ఇచ్చారు. ఉత్తర, తూర్పు భారత్‌కూ బుల్లెట్ రైలు వేస్తామన్నారు. దీనిపై త్వరలో సర్వే ప్రారంభం కానుందని పేర్కొన్నారు. శరవేగంగా సాగుతున్న ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ రైలు పనులు పూర్తయ్యే దశకు వచ్చాయని.. ఈ అనుభవంతో మిగతా మూడు ప్రాంతాలకూ విస్తరిస్తామని చెప్పారు. వందే భారత్ రైలు సేవలను దేశవ్యాప్తం చేస్తామన్నారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ)ని అమలు చేస్తామని తెలిపారు. ముద్ర పథకం రుణ పరిమితిని రూ.20 లక్షలకు పెంచుతామని ప్రకటించారు. ప్రతి ఇంటికీ నీరు, పైప్ ద్వారా గ్యాస్ అందిస్తామని హామీ ఇచ్చారు. పీఎం సూర్య ఘర్ ద్వారా జీరో పవర్ బిల్‌ను సాకారం చేస్తామన్నారు. మరో ఐదేళ్లపాటు ఉచిత రేషన్ అందిస్తామని మోదీ తెలిపారు. ఇప్పటికే 4కోట్ల ఇళ్లు కట్టించామని.. మధ్య తరగతికి మరో 3కోట్ల ఇళ్లు నిర్మిస్తామని వెల్లడించారు.

నాలుగు స్తంభాలతో సంకల్ప్ పత్ర

పేదలు, యువశక్తి, అన్నదాత, నారీశక్తి.. అనే నాలుగు స్తంభాలపై సంకల్ప్ పత్రకు పునాదులు వేశామని మోదీ వెల్లడించారు. పదేళ్లలో ఎంతో ప్రగతిని సాధించామని, 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చామని అందుకే బీజేపీ మ్యానిఫెస్టో కోసం యావత్ దేశం ఎదురుచూసిందని చెప్పారు. భారత్‌ను గ్రీన్ ఎనర్జీ, ఫార్మా, ఎలక్ట్రానిక్, ఆటోమొబైల్, సెమీ కండక్టర్ హబ్‌గా మారుస్తామని ప్రకటించారు. వ్యవసాయంలో డ్రోన్‌ల వినియోగం పెంచుతామని మోదీ చెప్పారు. ప్రతి రైతు ఇంటిపై డ్రోన్లు తిరిగే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. అభివృద్ధికి ఆటంకంగా మారిన అవినీతిని అంతమొందించడానికి ఎంతో చేశామని, భవిష్యత్తులోనూ దీనిని కొనసాగిస్తామని చెప్పారు. 140 కోట్ల మంది ప్రజలను దృష్టిలో పెట్టుకుని మ్యానిఫెస్టోను తయారు చేసామని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. మోదీ గ్యారెంటీపత్రం 24 క్యారెట్ల బంగారంతో సమానమన్నారు. మోదీ గ్యారెంటీ, 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యాలుగా పేర్కొన్న బీజేపీ మ్యానిఫెస్టో తొలి కాపీలను ఐదేళ్లలో కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన నలుగురికి అందజేశారు. విశ్వబంధు, స్వస్థ భారత్, సురక్షిత భారత్, సుస్థిర భారత్, సమృద్ధ భారత్, సాంకేతిక, ప్రపంచ తయారీ కేంద్రం, అత్యుత్తమ శిక్షణ, క్రీడా, సాంస్కృతిక వికాసం, ఈజ్ ఆఫ్ లివింగ్, సుపరిపాలన అంశాలను మ్యానిఫెస్టోలో పొందుపరిచారు.

మ్యానిఫెస్టోలోని కీలక అంశాలు

ట్రాన్స్‌జెండర్లకూ ఆయుష్మాన్ భారత్; వందేభారత్ స్లీపర్, చైర్ కార్, మెట్రో రైల్ సర్వీసుల ప్రారంభం; జాతీయ విద్యా విధానం అమలు; 2036లో ఒలింపిక్స్ నిర్వహణ; పీఎం ఆవాస్ యోజనలో దివ్యాంగులకు ప్రాధాన్యం; యువతకు మౌలిక సదుపాయాల కల్పన; పర్యాటక రంగంలో లక్షల ఉద్యోగాల కల్పన; 3కోట్ల మంది మహిళలను లక్షాధికారుల చేసే లక్ష్యం; ఈశాన్యంలో సైన్యానికి ప్రత్యేకాధికారాల చట్టం క్రమంగా ఎత్తివేత; ఈ-శ్రమ్ పోర్టల్ ద్వారా గిగ్ వర్కర్లు, ట్యాక్సీ, ఆటో, ట్రక్కు డ్రైవర్లకు సంక్షేమ పథకాలు; తిరువళ్లూర్ కల్చరల్ సెంటర్ ద్వారా భారత సంస్కృతి ప్రపంచ దేశాలకు పరిచయం; ఉన్నత విద్యాసంస్థల్లో భారతీయ భాషల అధ్యయనానికి తోడ్పాటు; ఐరాస భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వానికి ప్రయత్నం; ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేలా శాటిలైట్ పట్టణాలు; ఏకలవ్య పాఠశాలలు, పీఎం జన్‌మన్ పథకాలకు ప్రాధాన్యం; అంతరిక్షంలో భారత స్పేస్ స్టేషన్ నిర్మాణం.

నిరుద్యోగం కనపడలే.. ద్రవ్యోల్బణం వినపడలే

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

దేశ ప్రజల జీవితాల్లో ఎంతో కీలకమైన నిరుద్యోగం, ద్రవ్యోల్బణం అనే అంశాలు బీజేపీ మ్యానిఫెస్టోలో లేనే లేవని, మోదీ ప్రసంగంలోనూ వినపడలేదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తప్పుబట్టారు. ఈమేరకు ఆయన ట్వీట్ చేశారు. ఈ రెండు అంశాలపై చర్చించడం బీజేపీకి ఇష్టం లేదని విమర్శించారు. యువత ఈసారి మోదీ వలలో పడదని, ఉపాధి విప్లవం రాబోతోందని వ్యాఖ్యానించారు. కాగా, మోదీ గ్యారెంటీ ఒక జుమ్లా అని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఆరోపించారు. యువతకు ఏటా 2కోట్ల ఉద్యోగాల హామీ ఏమైందని ప్రశ్నించారు. రైతు ఆదాయం రెట్టింపు చేశారా? అని నిలదీశారు. దక్షిణాదికీ బుల్లెట్ రైలు అంటున్నారని.. మొదటి బుల్లెట్ రైలే ఇంకా పట్టాలెక్కలేదని ఎద్దేవా చేశారు.

సెల్ టవర్ లేకున్నా మొబైల్ కమ్యూనికేషన్!

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14: స్మార్ట్‌ఫోన్ కమ్యూనికేషన్స్‌లో చైనా విప్లవాత్మక ఆవిష్కరణను తీసుకొచ్చింది. భూమిపై ఉన్న సెల్ టవర్ల అవసరం లేకుండా నేరుగా స్మార్ట్‌ఫోన్ కమ్యూనికేషన్‌ను సాధ్యం చేయగలిగేలా ప్రపంచంలోనే మొదటి ఉపగ్రహాన్ని ఆ దేశ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. స్వర్గంతో కనెక్ట్ అవ్వడం అని అర్థం వచ్చేలా దీనికి 'టియాంటాంగ్' అని దీనికి పేరుపెట్టారు. ఎనిమిదేళ్ల క్రితం చైనా రోదసీలోకి పంపిన 'టియాంటాంగ్-1' ఉపగ్రహ శ్రేణి ప్రస్తుతం మూడుకు చేరింది. ఇవి జియోసింక్రోనస్ కక్ష్యలో తిరుగుతూ మొత్తం ఆసియా-పసిఫిక్ ప్రాంతాన్ని కవర్ చేస్తున్నాయి. దీంతో ఈ ప్రాంతమంతా మొబైల్ శాటిలైట్ కనెక్టివిటీకి మార్గం సుగమమైంది. చైనాకు చెందిన 'హువావే' ఇప్పటికే ప్రపంచంలోనే శాటిలైట్ కనెక్టివిటీని సపోర్ట్ చేసే మొదటి మొబైల్ కంపెనీగా గుర్తింపు పొందింది. హువావే టెక్నాలజీస్ గతేడాది సెప్టెంబరులో శాటిలైట్ కాల్స్‌కు మద్దతునిచ్చే స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేసింది. తాజాగా ఆ జాబితాలో షియోమి, హానర్, ఒప్పో వంటి మొబైల్ కంపెనీలు కూడా చేరాయి. గతేడాది డిసెంబరు 18న చైనాలోని గాన్సు ప్రావిన్స్‌లో 6.2 తీవ్రతతో భూకంపం సంభవించినప్పుడు.. సాంప్రదాయ కమ్యూనికేషన్ వ్యవస్థలు పనిచేయలేదు. ఈ సమయంలో బాధితుల్లో కొందరు శాటిలైట్ కాల్ సౌకర్యం ద్వారా బాహ్య ప్రపంచంతో సమాచారాన్ని పంచుకోగలిగారు.







తెనాలిలో పవన్ కల్యాణ్‌కు స్వాగతం పలుకుతున్న పెమ్మసాని చంద్రశేఖర్, నాదెండ్ల మనోహర్ తదితరులు



జనసంద్రాన్ని తలపిస్తున్న తెనాలి ప్రధాన రహదారి





మున్సిపల్ కార్యాలయం ఎదుట జరిగిన సభలో ప్రసంగిస్తున్న పవన్ కల్యాణ్, సభలో పాల్గొన్న అభిమానులు

తెనాలి అభివృద్ధి మనోహర్, పెమ్మసానితోనే సాధ్యం

- వారిని గెలిపించాలన్న పవన్ కల్యాణ్
- కృష్ణా నదిలో చెక్‌డ్యామ్‌ల నిర్మాణం
- రైతుల సమస్యలు తీరుస్తాం
- ఆర్యవైశ్యులపై దాడులు జరగకుండా అండగా నిలుస్తాం
- తెనాలి ప్రజలతో పవన్ కల్యాణ్
- అభివృద్ధి ఎలా ఉంటుందో చూపుతామన్న మనోహర్
- మీకు సేవకుడిగా తృప్తి పొందుతానన్న చంద్రశేఖర్

తెనాలి, తెనాలి (మరీస్‌పేట), ఏప్రిల్ 14, (ఆంధ్రజ్యోతి): ఆంధ్రాప్యారిస్ పేరున్న తెనాలికి ఆ కీర్తిని తీసుకురావటానికి, అన్ని సమస్యలు పరిష్కరించటానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, కృష్ణా నదిలో చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, రైతులు, కౌలు రైతుల సమస్యలకు పరిష్కారం, పట్టణంలో సమస్యలకు చరమగీతం పాడతామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ హామీలిచ్చారు. వారాహి విజయభేరిలో భాగంగా ఆదివారం తెనాలి వచ్చిన ఆయనకు గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, తెనాలి అసెంబ్లీ అభ్యర్థి మనోహర్‌లు పుష్పగుచ్ఛాలిచ్చి స్వాగతం పలికారు. హెలీప్యాడ్ దగ్గర నుంచి మార్కెట్ సెంటర్ వరకు జనం నీరాజనం పట్టారు. వారాహి ర్యాలీ అనంతరం మార్కెట్ సెంటర్‌ల జరిగిన సభలో పవన్ మాట్లాడారు. మనోహర్ ఎమ్మెల్యేగా ఉన్న పదేళ్లలో జరిగిన అభివృద్ధి మినహా ఈ ఐదేళ్లలో ఒక్కటి కూడా కనిపించటంలేదని, ఇసుక దోపిడీ, గంజాయి పట్టణంగా తీర్చిదిద్దటంతో మాత్రమే వారు అభివృద్ధి సాధించారని విమర్శించారు. ఇసుక విచక్షణా రహితంగా తవ్వేయటంవల్ల భూగర్భ జలాలు పడిపోయి కొల్లిపర మండలంలో రైతులు అవస్థలు పడుతున్నారని, ఆ సమస్య తెనాలి, చుట్టుపక్కల మండలాలకూ ఉందన్నారు. దీనిని నివారించేందుకు కొల్లిపర దగ్గర్లో కృష్ణా నదిపై ఒక చెక్‌డ్యామ్ నిర్మిస్తామని, నదీ పరివాహక ప్రాంతం కోతకు గురికాకుండా రిటైనింగ్ వాల్స్ నిర్మాణం కూడా చేస్తామని హామీ ఇచ్చారు. ఇసుక అక్రమ తవ్వకాలు జగకుండా అడ్డుకుంటామన్నారు. తెనాలి పట్టణంలో కాల్వలు దుర్గంధం వెదజల్లుతున్నాయని, దీనిని నియంత్రించేందుకు అభివృద్ధి చేస్తామని, పట్టణంలో ట్రాఫిక్ సమస్యకూ పరిష్కారం చూపుతామన్నారు. పెదరావూరు-నందివెలుగు రోడ్డు నాలుగులైన్ల రహదారిని హైవే తరహాలో నిర్మిస్తామన్నారు. అమరావతి రాజధాని అభివృద్ధి చెందకపోవటం వల్లే తెనాలి అభివృద్ధికి నోచుకోలేదని, రోడ్లు కూడా దెబ్బతిన్నాయన్నారు. వాటిని అభివృద్ధి చేస్తామన్నారు. మనోహర్ మంచి అనుభవం ఉన్న రాజకీయవేత్త అని, అటువంటి వ్యక్తికి ఓటేసి గెలిపిస్తే మంచి జరుగుతుందన్నారు. పెమ్మసాని చంద్రశేఖర్ అమెరికాలో మంచి డాక్టర్‌గానే కాకుండా, మంచి ఆర్థికపరమైన సంపాదన ఉన్నా వాటిని వదిలి ఇక్కడికి వచ్చి మంచిచేస్తానని చెప్పారని, అటువంటి గొప్ప వ్యక్తిని గెలిపించాల్సిన అవసరం మీ అందరిపై ఉందన్నారు. సభలో మనోహర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్‌కు ఈ ప్రాంత ప్రజలు ఘన స్వాగతం పలికినందుకు కృతజ్ఞతలు చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువలకు ప్రాధాన్యం ఇచ్చే వ్యక్తి పవన్ కల్యాణ్ అని, ఆయనతో ఏడేళ్లుగా కలసి నడుస్తున్నానని, ఆయన ఆలోచనలు సొంత ప్రయోజనాల గురించి ఏరోజూ రాలేదని, నిత్యం రాష్ట్రం, దేశం కోసమే తపన పడేవారన్నారు. ఆయన మాటిస్తే జగన్‌లా తప్పరని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి, సంక్షేమం అంటే ఏమిటో చూపిస్తానని, గతంలో సీఎం జగన్ ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు ఇచ్చిన హామీలు ఏవీ నెరవేరలేదని, మన పక్కనే ఉన్న మున్సిపల్ కాంపెక్స్‌ను తొలగించి దీని స్థానంలో రూ. 15కోట్లతో కొత్త భవనం కడతామని, షాదీకానాలు, ఎస్సీ శ్మశాన వాటికలకు స్థలాలు ఇస్తామని, హామీఇచ్చి 14 నెలలు దాటిపోయిందని, ఇంతవరకు నెరవేరలేదన్నారు. అయితే తమ ప్రభుత్వం వచ్చాక అవన్నీ నెరవేర్చుతామన్నారు. తనకు సీటు త్యాగం చేసిన ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు, ఆయన అభిమానులకు ఎప్పుడూ రుణపడి ఉంటానన్నారు. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ వారాహి మీద వస్తే ఆ కిక్కే వేరని, ఆ కిక్కును ఇప్పుడు అనుభవించానని ఆనందం వ్యక్తంచేశారు. ఈ ఐదేళ్లలో గంజాయిని, మద్యాన్ని పారించి తెనాలి ప్రాంతంలోని తల్లిదండ్రుల కళ్లలో కన్నీరు నింపారన్నారు. అమర్‌రాజా వంటి కంపెనీలను పంపేసి పారిశ్రామికాభివృద్ధికి జగన్ సర్కారు పాడి కట్టిందన్నారు. పేదల టిడ్కో ఇళ్లను పిచ్చి చెట్లకు వదిలేసిన దుర్మార్గుడుగా జగన్ నిలుస్తాడన్నారు. 'రోడ్లు చూస్తే గుంతలు గుంతలు... మందేమో దోచుడు.. కరెంట్ బిల్లులు బాదుడు, నాయకులు చూస్తే బూతులే బూతులు తప్ప ఈ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. ప్రకృతి వనరుల్ని దోచుకున్నారని, చివరకు నిజాయితీపరుడైన పవన్‌ను తిట్టించారని, అయినా ఆయన తగ్గి కూటమి ఏర్పాటుకు కృషిచేసి, రాష్ట్రం కోసం పాటుపడుతున్నారన్నారు. నాకు డబ్బుపై ఆశలేదని, స్వార్థం లేనేలేదని, వచ్చే 30 సంవత్సరాల్లో ఒక్క రూపాయి కూడా అవినీతికి పాల్పడనని, అభివృద్ధి విషయంలో చెయ్యాలల్సిన దానికంటే ఎక్కువే చేస్తానని, ఈ విషయాన్ని పవన్ సమక్షంలో హామీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఆంధ్రాప్యారిస్ అందగాడు మనోహర్‌కు, నాకు ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తెనాలి పరిధిలో ఆర్యవైశ్యులు, ఇతర వర్గాలపై జరిగిన దాడులు దారుణమని, పవన్ చెప్పిన బాటలోనే తాము పూర్తిగా వారికి అండగా నిలుస్తామని చంద్రశేఖర్, మనోమర్ హామీ ఇచ్చారు. వేదికపై జనసేన జిల్లా పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, బీజేపీ నాయకుడు నాయుడు తదితరులు పాల్గొన్నారు.



పవన్‌కల్యాణ్‌కు స్వాగతం పలుకుతున్న నన్నపనేని రాజకుమారి, జయలక్ష్మి



వీరవల్లి మురళి ఆధ్వర్యంలో పవన్‌కల్యాణ్‌కు భారీగజమాలతో స్వాగతం

జనసేనానికి ఘనస్వాగతం

తెనాలి రూరల్, ఏప్రిల్ 14: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం తెనాలి విచ్చేసిన జనసేనాని పవన్ కల్యాణ్‌కు జనం నిరాజనాలు పలికారు. అడుగడుగునా ఆయనకు ఘన స్వాగతం లభించింది. ప్రత్యేక హెలికాప్టర్‌లో తెనాలికి సాయంత్రం 5.30 గంటలకు విచ్చేసిన పవన్‌కు ఉమ్మడి పార్టీల తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థి, జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, నన్నపనేని రాజకుమారి, గాదెవెంకటేశ్వరరావు పలువురు ఉమ్మడి పార్టీల నాయకులు ఘన స్వాగతం పలికారు. సుల్తానాబాద్ నుండి వారాహి వాహనంపై పవన్ తెనాలి - గుంటూరు ప్రధాన రహదారికి వేలాది మంది ఉమ్మడి పార్టీల శ్రేణులు అభిమానులతో చేరుకున్నారు. అక్కడ పార్టీ శ్రేణులు పవన్‌కు గజమాలతో స్వాగతం పలికారు. దారిపొడవునా మహిళలు పవన్‌కు హారతులు ఇస్తూ దిష్టితీసి ఆయనపై ఉన్న అభిమానాన్ని చాటారు. చెంచుపేట డౌన్‌కి చేరుకున్న వారాహి వాహనంకు 108లు ఎదురురావడంతో పవన్ తన కాన్వాయ్‌ని పక్కకుతీసి దారి ఇచ్చారు. అనంతరం రైల్వేపైఓవర్ బ్రిడ్జ్ పైగా వారాహి వాహనం మార్కెట్ ఏరియాకు చేరుకుంది. సభాప్రాంగణమైన అన్నాబత్తుని సత్యనారాయణ మునిసిపల్ పురవేదిక వద్ద గుంటూరు, కృష్ణ, బాపట్ల జిల్లాల నుండి వేలాదిగా వచ్చిన ప్రజానీకాన్ని చూసి పవన్ పులకించారు. వారికి అభివాదం చేస్తూ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపి తన ప్రసంగాన్ని ప్రారంభించారు. పవన్‌రాకతో రోడ్లు అన్ని ట్రాఫిక్‌తో నిండిపోయాయి. దీంతో వేలాదిగా తరలివస్తున్న ఉమ్మడి పార్టీశ్రేణులు సభాస్థలికి చేరుకోలేకపోయారు.



పవన్ కల్యాణ్‌కు స్వాగతం పలుకుతున్న చిన్నారులు

సుల్తానాబాద్‌లో గజమాలతో ఘన స్వాగతం

తెనాలి మారీసుపేట, ఏప్రిల్ 14: జనసేన పవన్‌కల్యాణ్‌కు తెనాలిలో ఘన స్వాగతం లభించింది. గణేష్ యూత్ కన్వీనర్, టీడీపీ సీనియర్ నాయకులు వీరవల్లి మురళి ఆధ్వర్యంలో 20 అడుగుల భారీ గజమాలను పవన్ కల్యాణ్, ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్‌లకు వేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కనగాల నాగభూషణం, మమతానాగేశ్వరరావు, బిట్రా యుగంధర్, సిద్ధాంతి శ్రీనివాస్, శంకర్‌నాయక్, అనీల్, ఏలీషా, కుంచాల శ్రీనివాసరరావు, అంకారావు, తన్నీరు ఏడుకొండలు, భద్రయ్య, పంచుమర్తి భాస్కర్, రావి చిన్ని గణేష్ యూత్ సభ్యులు పలువురుకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బస్సుల పైనుంచి అభిమానుల ఉత్సాహం

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 99854 11227 99854 02292

అవినీతి లేకుండా ప్రజలకు మంచిచేస్తా

● పెమ్మసాని చంద్రశేఖర్

తెనాలి రూరల్, ఏప్రిల్ 14: రాజకీయాల్లో రాజీపడకుండా అక్రమ సంపాదనకు తావు లేకుండా ప్రజలకు మంచిచేస్తానని పవన్ సాక్షిగా ప్రమాణం చేస్తున్నట్లు ఉమ్మడి పార్టీల గుంటూరు ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం తెనాలిలో జరిగిన పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచార సభకు ఆయన హాజరై ప్రసంగించారు. తాను సొంత గడ్డకు సేవ చేయాలన్న ఆలోచనతో మాత్రమే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. పవన్‌లాగే తాను కూడా ముక్కుసూటిమనిషినన్నారు. ప్రజలకు మంచి చేయాలన్న తలంపుతోనే ఎన్నారైగా ఉన్న తాను తిరిగి స్వదేశానికి వచ్చానన్నారు. రాజకీయాల్లో అవినీతి మరకలేకుండా కేవలం ప్రాంతానికి, ప్రజలకు మంచి జరిగేలా సేవకుడిగా ముందుకు నడుస్తానని ఆయన సభాముఖంగా హామీఇచ్చారు. పవన్ కల్యాణ్ పెమ్మసానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని ప్రజలందరూ పెమ్మసానిని గెలిపించుకోవాలని పవన్ విజ్ఞప్తి చేశారు.

తెనాలిని గంజాయి వనంలా మార్చారు

● ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్

వైసీపీ ఐదేళ్ల పాలనలో తెనాలి ప్రాంతాన్ని గంజాయి వనంలా మార్చారని జనసేన పీఏసీ చైర్మన్, ఉమ్మడి పార్టీల తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తెనాలి విచ్చేసిన జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌తో కలిసి తెనాలి మునిసిపల్ మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో మనోహర్ ప్రసంగించారు. ఒకప్పుడు కళలకు, కళాకారులకు, రాజకీయ నాయకులకు, వ్యాపారులకు, వైద్యం, విద్యకు తెనాలి పెట్టింది పేరుగా విరాజిల్లిందని వైసీపీ ఐదేళ్లపాలనలో గంజాయి విక్రేతలకు నిలయంగా మారి తెనాలి ఖ్యాతి అట్టడుక్కు చేరిందని మనోహర్ ఆవేదన వ్యక్తం చేశారు. తెనాలి ప్రాంతంలో ఇటీవల ఎన్నడూ లేనివిధంగా వ్యాపారులు కంటిమీద కునుకు లేకుండా గడిపే పరిస్థితి తలెత్తిందన్నారు. తాళాలు వేసిన దుకాణాల్లో చోరీలు జరగడం పరిపాటిగా మారిందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే గంజాయి, అక్రమ మద్యం, దొంగతనాలపై ప్రత్యేక దృష్టిపెట్టి వాటిని పూర్తి స్థాయిలో నియంత్రిస్తామన్నారు. నందివెలుగు నుండి పెదరావూరు వరకూ నాలుగులైన్ల రోడ్డును పూర్తిచేయడంతో పాటు పట్టణంలో తాగునీటికోసం ప్రతి ఇంటికి కుళాయిలు ఏర్పాటు చేసి శుభ్రమైన నీరును అందిస్తామన్నారు. అదేవిధంగా ట్రాఫిక్ సమస్యను నియంత్రించేందుకు ప్రత్యేక దృష్టిపెట్టనున్నట్లు చెప్పారు. కొల్లిపర మండలంలో రైతుల కోసం అవసరమైన చర్యలు తీసుకుంటానన్నారు. నియోజవర్గంలో తాను చేసిన అభివృద్ధి మినహా గత ఐదేళ్లలో జరిగిందేమిలేదన్నారు. ఉమ్మడిపార్టీల అభ్యర్థులు గెలిచినవెంటనే తెనాలి ప్రాంతాన్ని అభివృద్ధి, సంక్షేమ పథంలో నడిపిస్తానని మనోహర్ స్పష్టం చేశారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

తెనాలి క్రైం, ఏప్రిల్ 14: విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు తెనాలి అగ్నిమాపక సిబ్బంది ఆదివారం నివాళులర్పించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, అగ్నిప్రమాద నివారణకు నూతనంగా వచ్చిన సాంకేతికత గురించి వివరించారు. ఎలక్ట్రికల్ అగ్ని ప్రమాదాలు, వంట గదుల్లోను, ఆసుపత్రి, హోటల్స్, పరిశ్రమల్లో జరిగే అగ్ని ప్రమాదాలు సమయంలో వాటి నివారణకు చేపట్ట వలసిన చర్యల గురించి అగ్నిమాపక అధికారి వివరించారు. దీనిపై ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది షేక్ సాయిబాబు, జి.వి.సుబ్బారావు, ఎం.నాగేశ్వరరావు, బొర్రా శ్రీనివాసరావు, జి.రవి, తదితరులు పాల్గొన్నారు.

పొన్నూరులో...

పొన్నూరు టౌన్, ఏప్రిల్ 14: అగ్నిమాపక అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని అగ్నిమాపక శాఖ అధికారి కె.ప్రసాదరావు అన్నారు. ఆదివారం పట్టణంలో ఫైర్ స్టేషన్‌లో అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభమైయ్యాయి. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక అమరవీరులకు నివాళులు అర్పించారు. ఫైర్ ఆఫీసర్ ప్రసాదరావు మాట్లాడుతూ వారం పాటు పొన్నూరు పట్టణ, మండలంలో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నోటీసు

IN THE COURT OF THE XI ADDL. DIST. JUDGE ::TENALI
E.P. No: 3 /2022 in P.L.C. No. 59 / 2016
Between:
Logisetty Rama Krishna ...DHr
And
Logisetty Syamala(Died)&Another ...JDr's
To,
JDr-2:Logisetty Vinay Kumar, S/o. L. Masthan Rao, R/o. Door No.32-8-4, Sundaraiah Nagar, Opp. Sultanabad, Tenalai, Guntur Dist.
పైనెంబరు ఇ.పి.లో 2వ జె.డి.ఆర్. అయిన మీకు ఆర్డర్-21 రూల్-35 నోటీసులు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది:29-04-2024కి వాయిదావేసినారు. కావున వాయిదా రోజున ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

జె. శ్రీనివాసరావు,
డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్, తెనాలి. సెల్:8142676540

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

పొన్నూరు టౌన్, ఏప్రిల్ 14: పట్టణ శివారులోని ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం పొన్నూరు పట్టణంలోని వెంకటేశ్వర నగర్ కాలనీకి చెందిన పి ప్రశాంతి (27) గుంటూరు వైపు నుంచి ద్విచక్ర వాహనంపై స్నేహితుడితో కలిసి పొన్నూరు పట్టణానికి వస్తున్నారు. పట్టణ శివారులో వైసీపీ నాయకుడికి చెందిన ట్రాక్టర్ వాహనం అకస్మాతుగా రోడ్డుపైకి రావటంతో ద్విచక్ర వాహనం ట్రాక్టర్‌ను ఢీ కొంది. ప్రమాదంలో ప్రశాంత్ తలకు తీవ్ర గాయాలై సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. మృతుడి స్నేహితుడికి కూడా తీవ్ర గాయాలు కాగా స్థానికులు పొన్నూరు పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. గాయపడిన యువకుడి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఉమ్మడి పార్టీ శ్రేణులతో కలిసి నివాళులర్పిస్తున్న నాదెండ్ల మనోహర్

అంబేద్కర్ ఆశయాలతో ముందుకు నడుద్దాం

● నాదెండ్ల మనోహర్

తెనాలి రూరల్, ఏప్రిల్ 14: భారత రాజ్యాంగనిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను అందిపుచ్చుకుని ముందుకు నడుద్దామని జనసేన పీఏసీ చైర్మన్, ఉమ్మడి పార్టీల తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఆదివారం భారతీ రాజ్యాంగనిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని తెనాలి చినరావూరు రైల్వేస్టేషన్ రోడ్డులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఉమ్మడి పార్టీల శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. టీడీపీ,జనసేన, బీజేపీ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో..

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. దేశం కోసం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన సేవలను మననం చేసుకున్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు తాడిబోయిన హరిప్రసాద్, డాక్టర్ వేమూరి శేషగిరిరావు, కంచర్ల ఏడుకొండలు, మల్లవరపు విజయ్‌కుమార్, పెండ్యాల వెంకట్రావు , పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

రైల్లో నుంచి జారి పడి యువతి మృతి

గద్వాల క్రైం, ఏప్రిల్ 14: ప్రమాదవశాత్తు రైలు నుంచి జారిపడి ఓ యువతి మృతి చెందింది. ఈ సంఘటన జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు సమీపంలో జరిగింది. సంఘటనకు సంబంధించి రైల్వే హెడ్‌కానిస్టేబుల్ రామకృష్ణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గుంటూరు జిల్లా కేంద్రానికి చెందిన వెంకటశశి ప్రియాంక (30), ఆమె భర్త జితేంద్ర జడ్చర్లలో నివాసం ఉంటున్నారు. జితేంద్ర జడ్చర్లలోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. భార్యభర్తలు రెండు రోజుల క్రితం తిరుపతికి వెళ్లి వచ్చారు. అనంతరం ప్రియాంక తన తండ్రి, తమ్ముడికి తిరుపతి ప్రసాదం ఇచ్చి వచ్చేందుకు శనివారం గుంటూరుకు వచ్చింది. తిరిగి సాయంత్రం గుంటూరు నుంచి జడ్చర్లకు వచ్చేందుకు రైలు ఎక్కింది. అర్ధరాత్రి సమయంలో గద్వాల హౌసింగ్ బోర్డు సమీపంలో ప్రమాదవశాత్తు రైల్లో నుంచి జారిపడి మృతి చెందింది.

టీడీపీతోనే యువతకు ఉపాధి అవకాశాలు

● మాజీ ఎమ్మెల్యే . ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్

పొన్నూరు టౌన్, ఏప్రిల్ 14: తెలుగుదేశం పార్టీతోనే యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ స్పష్టంచేశారు. ఆదివారం పట్టణంలోని 28, 29, 25, 27 వార్డుల్లో ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కరపత్రాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా వార్డులో పలువురు మహిళలు ప్రజలు నరేంద్ర కుమార్‌ను కలిసి తాము ఎందుర్కొంటున్న సమస్యలు తెలియజేసి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. నరేంద్ర కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించటంలో పూర్తిగా విఫమైందని ఆరోపించారు. తాగునీరు అందించలేని పాలకులకు ఓట్లు అడిగే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. అడ్డగోలు నిబంధనలు చెప్పి పెన్షన్లు తొలగించిన అరాచకం వైసీపీ పాలనలోనే జరిగిందని ఆరోపించారు. వృద్ధాప్యంలో పింఛన్‌పై బతికే వృద్ధుల పింఛను తొలగించి ఇబ్బందులకు గురిచేయటం సబబా అన్ని ప్రశ్నించారు. టీడీపీ హయాంలో ప్రజల సొంత ఇంటి కల సాకారం చేసేందుకు టిడ్కో ఇళ్లు నిర్మిస్తే వాటిని కూడా పంపిణీ చేయకుండా అడ్డుకున్న నాయకులు వైసీపీ వారన్నారు. యువత ఉపాధి లేక రాష్ట్రం నుంచి పక్క రాష్ట్రాలకు వలస వెళ్లే పరిస్థితులు ఉన్నాయన్నారు. తెలుగుదేశ ప్రభుత్వం అధికారంలోకి రాగానే యువతకు ఉపాధి కల్పించటమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. నిరుద్యోగ భృతి అందించి నిరుద్యోగులను ఆదుకుంటామన్నారు. తల్లికి వందనం పేరుతో ఆడపడుచుల ఆర్థికాభివృద్ధికి బాటలు వేయనున్నట్లు చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఇంటికి చేర్చి ప్రజలను ఆదుకోనున్నట్లు చెప్పారు. ఈ పర్యటనలో టీడీపీ జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



వార్డులో పర్యటిస్తూ సమస్యలు తెలుసుకుంటున్న నరేంద్ర కుమార్

టీడీపీలో చేరిన వైసీపీ కుటుంబాలు

నిడుబ్రోలు 12వ వార్డుకు చెందిన పలు వైసీపీ కుటుంబాలు ఆదివారం ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి. మోపర్తి నాగేశ్వరరావు, కారసాల సంసోను, రావినూకల రాజేష్, చుండూరు శ్రీకాంత్, చిలకా జాన్, ఆలూరు నరేంద్ర, సందీప్, కూచిపూడి ప్రవీన్, చొప్పర మాస్ తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. కార్యక్రమంలో నిడుబ్రోలు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుడికి నివాళి....

పట్టణంలోని 25వ వార్డుకు చెందిన మాజీ సైనికుడు షేక్ మీరా మృతికి ఆదివారం ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ నివాళులర్పించారు. మీరా మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మీరా కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేసారు.

చిరస్మరణీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్: ధూళిపాళ్ళ

పొన్నూరు టౌన్, చేబ్రోలు, ఏప్రిల్ 14: రాజ్యాంగ నిర్మాణంలో ప్రతి ఒక్కరి హృదయాలో బాబాసాహెబ్ అంబేద్కర్ చిరస్మరనీయుడిగా నిలిచారని మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. పొన్నూరు, చేబ్రోలు మండలాలో ఆదివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో పట్టణ, మండలంలో భారీ ర్యాలీలు నిర్వహించారు. ఎద్దు రత్నరాజు అధ్యక్షతన జైభీం సమూహం ఆధ్వర్యంలో పట్టణంలోని ఐల్యాండ్ సెంటర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ వేడుకలో మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పాల్గొని అంబేద్కర్‌కు నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణం ద్వారా సమాజంలో నిరాదరణకు గురవుతున్న వర్గాలు అభ్యున్నతికి అంబేద్కర్ పాటుపడ్డారన్నారు. వైసీపీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ అంబేద్కర్‌కు నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ అంబేద్కర్ జయంతి వేడుకలో పాల్గొని నివాళులర్పించారు. అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు అంబేద్కర్‌కు నివాళి అర్పించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా జై భీం సమూహం కేక్‌ను కట్ చేసి పంచిపెట్టింది. ఈ కార్యక్రమంలో పలు ప్రజా సంఘాల నాయకులు, దళిత సంఘాల నాయకులు నివాళ్లు అర్పించారు. పట్టణంలోని సివిల్ కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ అధ్యక్షుడు పొందుగల చైతన్య అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

● తెనాలి, మారీసుపేట ఏప్రిల్ 14: చినరావూరులోని బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కోస్తాంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్నాటి నాగరాజు అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళి అర్పించారు. నియోజకవర్గ కన్వీనర్ నన్నపనేని సునీల్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణ గౌరవాధ్యక్షుడు కొసనం నాగపవన్ కుమార్, కె ఫణికుమార్, ఎం లిఖిత్, మణికంఠ పాల్గొన్నారు.

● చినరావూరులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏపీ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏపీ బీసీ సంక్షేమ సంఘ నియోజకవర్గ అధ్యక్షుడు జొన్నాదుల వెంకటేవ్వరావు నివాళి అర్పించారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు కుర్రా శ్రీను, కౌన్సిలర్ కుర్రా సుజాత, సుబ్రహ్మణ్యం,యశ్వంత్, జొన్నాదుల మురళి తదితరులు పాల్గొన్నారు.

● కొల్లిపర, ఏప్రిల్ 14: మండల కేంద్రం కొల్లిపరలో అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ పిల్లి రాధిక, దళిత సంఘాల నాయకులు, సీపీఎం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం సీనియర్ నాయకుడు ములకా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మేధావి అంబేద్కర్ అని, ఆయన అడుగుజాడల్లో యువత నడవాలన్నారు. కార్యక్రమాల్లో సీపీఎం మండల కార్యదర్శి కోటా చంద్రశేఖర్, నాయకులు మండ్రు రాజు, కంచర్ల అమృతరాజు, కె. భూషణం, జె. సురేంద్ర, సీహెచ్ సుధాకర్, కనపర్తి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

● తెనాలి రూరల్: మండలంలోని శాఖా గ్రంథాలయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి గ్రంథాలయాధికారిని కడియాల సుజాత పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ బీర్ అంబేద్కర్ చేసిన సేవలను విద్యార్థులకు వివరించి బిస్కెట్లు, చాక్లెట్లు పంచిపెట్టారు. పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.




అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పించి మాట్లాడుతున్న ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్



శాఖా గ్రంథాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సుజాత

SUPER HIT నేడే చూడండి



గుంటూరు	-	కీర్తన
గుంటూరు	-	గౌరీ శంకర్
గుంటూరు	-	ఫోనిక్స్ మాల్
గుంటూరు	-	హరిహర మహల్ కాంప్లెక్స్
గుంటూరు	-	వి. ప్లాటినమ్
గుంటూరు	-	పివిఆర్ ఐనాక్స్
గుంటూరు	-	సినీ స్క్వేర్
టంగుటూరు	-	అప్సర
ఒంగోలు	-	గోపి థియేటర్
ఒంగోలు	-	రత్న మహల్
ఒంగోలు	-	రవిప్రియ మాల్
చిలకలూరిపేట	-	సాయి కార్తీక్
సత్తెనపల్లి	-	శ్రీలక్ష్మి
మాచర్ల	-	నాగార్జున కళామందిర్
వినుకొండ	-	అరుణా థియేటర్
అద్దంకి	-	విఎస్ఎస్ కాంప్లెక్స్
చీరాల	-	సురేష్ మహల్ కాంప్లెక్స్
చీమకుర్తి	-	కె3కె స్క్రీన్స్
తెనాలి	-	మినీ సంఘమేశ్వర
రేపల్లె	-	రాజ్యలక్ష్మి
బాపట్ల	-	శ్రీనివాస
బాపట్ల	-	పిక్చర్ టైమ్
ఇంకొల్లు	-	రామకృష్ణ కాంప్లెక్స్

గుంటూరు జిల్లా -శ్రీ వెంగమాంబ సినిమాస్ 90975 19999
Contact: 98480 44559